



నల్లగొండ, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 07: దేశంలోనే మొదటి ఏడాదిలో 55వేల 143 ఉద్యోగాలు ఇచ్చింది ఒక్క తెలంగాణలోనేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. నల్గొండ కాంగ్రెస్ విజయోత్సవ సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రధాని మోడీకి సవాల్ విసిరారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో తాము ఇచ్చిన ఉద్యోగాలు ఎక్కడైనా ఇస్తే.. ఢిల్లీ నడిబజార్ లో వచ్చి క్షమాపణ చెబుతానంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలోనే మా అడ్డాకు వచ్చి అడ్డగోలుగా మాట్లాడొద్దని కేంద్ర మంత్రి నడ్డాను హెచ్చరించారు. ఏడాదిలో 21కోట్లతో రెండు లక్షల రుణమాఫీ చేసిన చరిత్ర మా కాంగ్రెస్ పార్టీదని అన్నారు. ఒక్క నల్గొండ జిల్లాలోనే 2004 కోట్ల రుణమాఫీ జరిగిందని.. ఉచిత కరెంట్ పేటెంట్ కాంగ్రెస్ పార్టీదేనని చెప్పుకొచ్చారు.

# మేమిచ్చినన్ని ఉద్యోగాలు మీరిచ్చారా?

- నిరూపిస్తే...ఢిల్లీలో నడి బజారులో క్షమాపణలు చెబుతా
- బిజెపి అధ్యక్షుడు నడ్డాకు సీఎం రేవంత్ సవాల్





## తెలంగాణలో మార్పు

# భాజపాతోనే సాధ్యం

- ఎన్నికలు ఎక్కడ జరిగినా భాజపా
- జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా

హైదరాబాద్,యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 07: తెలంగాణలో మార్పు భాజపాతోనే సాధ్యమవుతుందని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు. 13 రాష్ట్రాల్లో భాజపా, 6 రాష్ట్రాల్లో ఎన్డీయే కూటమి పాలిస్తోందన్నారు. జమ్మూకశ్మీర్‌లో అత్యధిక సీట్లతో విపక్షంలో ఉన్నాం..





2వ పేజీలో...

# తెలంగాణకు మరోసారి భూప్రకంపనలు

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 07: తెలంగాణను మరోసారి భూప్రకంపనలు వణికించాయి. మహబూబ్‌నగర్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో శనివారం మధ్యాహ్నం 1.22 గంటల ప్రాంతంలో కొద్ది సెకండ్ల పాటు భూమి కంపించింది. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 3.0గా నమోదైనట్లు అధికారులు తెలిపారు. కౌకుంట్ల మండలం దాసరిపల్లి సమీపంలో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. దీని ప్రభావంతో కృష్ణ పరివాహక ప్రాంతంలో, జూరాల ప్రాజెక్టుకు ఎగువ, దిగువన ప్రాంతాల్లో భూప్రకంపలు వచ్చాయి. మూడు రోజుల కిందట కూడా తెలుగు రాష్ట్రాల్లో భూప్రకంనపలు సంచలనం సృష్టించాయి.



# మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి

ఏటా రూ. 20వేల కోట్ల వడ్డీలేని రుణాలు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 07: మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని... ఇందులో భాగంగానే ఏటా రూ. 20వేల కోట్ల వడ్డీలేని రుణాలను అందిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఐదేళ్లలో రూ.లక్ష కోట్ల మేర రుణాలు మహిళలకు ఇవ్వాలని నిర్దేశించుకున్నామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేదే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.



## రాష్ట్రవ్యాప్తంగా టీచర్,పేరెంట్స్ మీటింగ్

- కడప ఇంత అధ్వాన్నంగా ఉందా
- డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ ఆశ్చర్యం



2వ పేజీలో...





భువనగిరి, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 07:చెరువులోకి కారు దూసుకెళ్లడంతో ఐదుగురు యువకులు మృతి చెందిన సంఘటన భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలంలో శనివారం తెల్లవారు జామున చోటుచేసుకుంది. మరొకరు సురక్షితంగా బయటపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను వెలికి తీశారు.

# భూదాన్ పోచంపల్లి రోడ్డు ప్రమాదం

ఐదుగురు యువకులు జలసమాధి



2వ పేజీలో...

# కొత్త పంథాలు వెతుక్కుంటున్న సైబర్ నేరగాళ్లు

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 07: రోజుకో కొత్త రకం నేరాలతో సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. ఏదో ఒకరకంగా నమ్మించి వారి బ్యాంక్ అకౌంట్స్ పూర్తిగా ఖాళీ చేసేస్తున్నారు. ఈ విషయాల పట్ల సరైన అవగాహన లేకపోవడంతో బాగా చదవుకున్న వారు కూడా సైబర్ నేరగాళ్ల బుట్టలో పడి లక్షలు, కోట్లు కోల్పోతున్నారు. దీనికి సంబంధించి నిత్యం వార్తా కథనాలను మనం చూస్తూనే ఉన్నాం.. ట్రాయ్‌తో పాటు పోలీసులు సైబర్ నేరాల పట్ల ప్రజలను అప్రమత్తం చేసేందుకు ఆన్‌లైన్ వేదికగా పలు అవగాహన కార్యక్రమాలను సైతం చేపడుతోంది. మరి ప్రస్తుతం ట్రెండింగ్‌లో ఉన్న సైబర్ నేరాలకు సంబంధించిన సమాచారం మీ కోసం..

## తుమ్మల వ్యాఖ్యలపై కేటీఆర్



# మండిపాటు

అన్నదాతల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే ఊరుకోం : మాజీ మంత్రి కేటీఆర్



# అజిత్ పవార్‌కు భారీ ఊరట

న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్7 : డిప్యూటీ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన మరుసటి రోజే అజిత్ పవార్‌కు భారీ ఊరట లభించింది. గతంలో సీజ్ చేసిన కోట్లు విలువైన బినామీ ఆస్తులను ఆదాయపన్ను శాఖ తాజాగా క్లియర్ చేసింది. అజిత్ పవార్, అతని కుటుంబ సభ్యులు బినామీ ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలను ఆదాయ పన్నుశాఖ (ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్)కు చెందిన బినామీ ఆస్తుల లావాదేవీల నిరోధక అప్పీలెట్ ట్రిబునల్ కొట్టిపారేసింది.

2వ పేజీలో...

కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీల మధ్య రాజకీయ వైరుధ్యం పెరుగుతూ వచ్చింది. ఇటు మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్, ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన (యుబిటి) మధ్య విభేదాలు స్పష్టంగా కనిపించాయి. ఇండియా కూటమిలో కాంగ్రెస్‌కు మిత్రపక్షాల నుంచి వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఇండియా కూటమిలో పార్టీల మధ్య ఉన్న విభేదాలు మరోసారి బయటపడ్డాయి. ముఖ్యంగా కాంగ్రెస్ అండగా నిలుస్తున్న ప్రాంతీయ పార్టీలు తాజాగా తమ స్వంత డిమాండ్లపై దృష్టి సారించడం గమనార్హం. ఇటీవల పార్లమెంట్‌లో కీలకమైన ఆందోళనలు జరుగుతున్నప్పటికీ, ఈ వివిధ పార్టీల మధ్య సమన్వయం లేకపోవడం ప్రతిపక్ష కూటమికి సంక్షోభాన్ని తెలుస్తోంది. సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ), తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) వంటి పార్టీలు తమ సొంత రాష్ట్ర సమస్యలపై ఆందోళనలు ప్రారంభించాయి. ఎస్పీ ఎంపీలు ఉత్తరప్రదేశ్‌లో రైతులకు న్యాయం చేయాలని పట్టుబట్టగా, టీఎంసీ ఎంపీలు పశ్చిమ బెంగాల్‌కు నిధుల విడుదలపై కేంద్రాన్ని నిలదీశారు. ఇదే సమయంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరుగుతున్న అదానీ కేసు ఆందోళనకు ఈ పార్టీలు మద్దతు ఇవ్వకపోవడం, బీజేపీని ఎదుర్కొనే ప్రతిపక్ష ఐక్యత మీద అనుమానాలను రేకెత్తిస్తోంది. రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంట్ వద్ద నిరసనకు దిగినప్పటికీ, మిగతా కూటమి పార్టీల నిర్లిప్తత ఈ పోరాటానికి ఊపందించలేదు. అదానీ వ్యాపారంపై అమెరికాలో నమోదైన కేసులు, మణిపూర్ అల్లర్లు వంటి అంశాలు కాంగ్రెస్ ప్రధాన డిమాండ్లుగా ఉండగా, ఇతర పార్టీలకు వీటిపై పెద్దగా ఆసక్తి లేకపోవడం కాంగ్రెస్ ఒంటరితనాన్ని పెంచుతోంది. ఇండియా కూటమిలో ఈ విభేదాలు బీజేపీకి మరింత బలం చేకూరుస్తున్నాయి. పార్లమెంట్‌లో ప్రతిపక్ష పార్టీల ఐక్యత లేదని చాటిచెప్పేలా బీజేపీ నాయకత్వం దీన్ని సద్వినియోగం చేసుకునే ప్రయత్నం చేస్తోంది. గతంలో వ్యవసాయ చట్టాలపై ఉద్యమం, మణిపూర్ అంశం, ఇప్పుడు అదానీ వ్యవహారం విషయాల్లోనూ చివరకు కాంగ్రెస్ ఏకాకి కావడం, బీజేపీ రాజకీయ ప్రాబల్యాన్ని పెంచడం స్పష్టమవుతోంది. ఇప్పటికే బలహీనంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ, కూటమి అంతర్గత విభేదాల కారణంగా మరింత ఒంటరితనానికి గురవుతుండటం పార్టీ నాయకత్వానికి పెద్ద సవాలుగా మారింది. రానున్న పార్లమెంట్ సమావేశాల్లో ప్రతిపక్షాలు ఏకంగా ముందుకెళ్లగలిగితేనే బీజేపీని ఎదుర్కోవడం సాధ్యం అవుతుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇండియా కూటమిలో ఎవరికి వారే యమునా తీరే లాగా పరిస్థితి తయారయ్యింది. కాంగ్రెస్ తీరుపై అసంతృప్తితో ఉన్న మిత్రపక్షాల సంఖ్య పెరుగుతోంది. ఢిల్లీలో ఒంటరిగా పోటీ చేస్తామని ఆప్ ఇప్పటికే ప్రకటించింది. పార్లమెంట్ సమావేశాలు ఇండియా కూటమి లోని విభేదాలను మరోసారి బయటపెట్టాయి. అదానీ అంశంపై పార్లమెంటు లోపలేకాదు, బయటకూడా రచ్చ ఆగడం లేదు. మోదీని విమర్శిస్తూ రాహుల్‌గాంధీ నేతృత్వంలో పార్లమెంటు మకరద్వారం దగ్గర విపక్ష ఎంపీలు నిరసన తెలిపారు. అయితే ఇండియా కూటమిలో రెండు పార్టీలు మాత్రం ఈ ఆందోళనకు దూరం అయ్యాయి. ఇండియా కూటమి ఆందోళనకు తృణమూల్, సమాజ్‌వాదీ పార్టీలు దూరంగా ఉన్నాయి. ఉత్తర ప్రదేశ్ సంభల్ మతఘర్షణలపై చర్చకు సమాజ్ వాదీ పట్టుబట్టింది. సంభల్ కంటే అదానీ వ్యవహారం పెద్దది కాదన్నారు ఎస్పీ నేతలు. బంగ్లాదేశ్ హింస, నిరుద్యోగం, అధిక ధరలు, మణిపూర్ అల్లర్లు, బెంగాల్ సమస్యలపై చర్చకు తృణమూల్ కాంగ్రెస్ డిమాండ్ చేసింది. అంతేకాకుండా ఇండియా కూటమి పగ్గాలు మమతా బెనర్జీకి అప్పగిస్తే బాగుంటుందని అంటున్నారు టీఎంసీ నేతలు. ప్రధాని మోదీని ఢీకొట్టే శక్తి కాంగ్రెస్ నేతలకు లేదన్నారు టీఎంసీ ఎంపీ కీర్తిఆజాద్. బెంగాల్‌లో బీజేపీని దీదీ సిక్సర్ కొట్టారని, ఆరు అసెంబ్లీ ఉప ఎన్నికల్లో గెలిచి సత్తా చాటారని అన్నారు. ప్రధాని మోదీ బెంగాల్‌కు వచ్చి మమతను విమర్శించినప్పుడల్లా ఆమె శక్తి రెట్టింపు అవుతోందన్నారు కీర్తి ఆజాద్. ఇక ఢిల్లీ ఎన్నికల విషయంలో ఒంటరిగానే పోటీ చేస్తామని, ఆమ్ ఆద్మీ పార్టీతో ఎలాంటి పొత్తు ఉండదని కాంగ్రెస్ పార్టీ శుక్రవారంనాడు ప్రకటించింది. రాష్ట్రంలోని 70 అసెంబ్లీ స్థానాలకు ఒంటరిగానే పోటీ చేస్తామని ఢిల్లీ కాంగ్రెస్ అధ్యక్షుడు దేవేంద్ర యాదవ్ తెలిపారు. ఏ పార్టీతోనూ పొత్తులుండవని స్పష్టం చేశారు. ఎన్నికల అనంతరమే ముఖ్యమంత్రి ఎవరనే దానిపై కాంగ్రెస్ లెజిస్లేటివ్ పార్టీ నిర్ణయం తీసుకుంటుందని వెల్లడించారు. అదానీ వ్యవహారంలో మరో మిత్రపక్షం ఎన్సీపీ నుంచి కూడా కాంగ్రెస్‌కు మద్దతు లభించడం లేదు. దీంతో ఇండియా కూటమిలో పెద్ద భాగస్వామి పార్టీలు అదానీ వ్యవహారంలో కాంగ్రెస్‌కు దూరమవుతున్నాయి. అయితే ఇండియా కూటమి పగ్గాలు దీదీకి అప్పగించడం పెద్ద జోక్ అని వ్యాఖ్యానించారు కాంగ్రెస్ ఎంపీ మాణిక్కం ఠాకూర్. అదానీ వ్యవహారంపై పార్లమెంట్ లోపల , బయట తమ ఆందోళన కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.



**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 7:** ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపిన రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.. శనివారం ఆయన మాట్లాడుతూ నేటిక ప్రజా పాలన లో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తైందని, మంత్రిగా నాయకుడిగా గురుకులాల్లో ఉన్న భాధలు తీర్చడానికి 40 శాతం కాస్మొటిక్, డైట్ చార్జీలు పెంచామని, అనేక సంక్షేమ కార్యక్రమాలు చేసిన ప్రభుత్వం.. భవిష్యత్ నాలుగేళ్లలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తాం.. ప్రజల ఆకాంక్షల అనుగుణంగా పని చేస్తమని, మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు . ప్రజలు మరింత సహకరించాలని పొన్నం ప్రభాకర్ పత్రిక ప్రకటనలో తెలిపారు..



**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 07:** ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో కులగణన సర్వే చేయించినందుకు రాష్ట్ర ఉద్యోగ జేఏసీ, బీసీ ఉద్యోగులు శనివారము ప్రజాభవన్ లో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసి కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కు మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటాన్ని బహుకరించి, భారీ గజమాల వేసి, శాలువాతో సత్కరించారు. అనంతరం భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏడాది పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా ఏడు ఎనిమిది తొమ్మిది తేదీల్లో నిర్వహిస్తున్న కార్నివాల్ ఉత్సవాల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొనాలని, ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పించాలని ప్రజా ప్రభుత్వం నిర్వహించిన కుల గణన సర్వేకు సంపూర్ణ సహకారం అందించి భాగస్వామ్యమైన ఉద్యోగులందరికీ అభినందనలు తెలిపారు. కుల గణన పూర్తి తర్వాత ప్రభుత్వం తయారు చేసేటువంటి సమగ్రమైన యాక్షన్ ప్లాన్ లోహొప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేస్తామని, రాష్ట్రం మన అందరిదీ.. రాష్ట్రాన్ని మనందరం కలిసి బాగు చేసుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు, దేవరకొండ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా ఆటోల బంద్ కు పిలుపునిచ్చిన ఆటో యూనియన్ సంఘాలు..





**జమ్మికుంట,యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 07:** జమ్మికుంట మండల పరిధిలోని స్థానిక బస్టాండ్ ఏరియా, కొత్తపల్లి మడిపల్లి చౌరస్తా వద్ద శనివారం రోజున, రాష్ట్రవ్యాప్తంగా ఆటోల బందుకు పిలుపునిచ్చిన యూనియన్ సంఘాలు నేడు రాష్ట్రవ్యాప్తంగా ఆటోలను బందు చేస్తూ నిరసనలు వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి ఉచిత బస్సు పథకం ప్రవేశపెట్టి నేటితో సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఆటో కార్మికులు జీవనోపాధి తీవ్రంగా దెబ్బతిన్నదని, ఈ పథకం వలన ఆటో కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని రాష్ట్రవ్యాప్తంగా మహాలక్ష్మి పథకం ప్రవేశ పెట్టడం వలన నాలుగు లక్షల ఆటో కార్మికులు రోడ్డున పడ్డామని కావున ఇట్టి పథకాన్ని ఆటో డ్రైవర్ల జీవనోపాధిని కాపాడాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డిసెంబర్ 7వ తేదీ శనివారం రోజున రాష్ట్ర వ్యాప్తంగా ఆటోలను బందు చేసి తెలంగాణ ప్రభుత్వానికి తమ నిరసనలు వ్యక్తం చేశారు. మరియు ఇన్సూరెన్స్ ఫిట్నెస్ పెండింగ్ చాలాన్లు రద్దుచేసి తమకు న్యాయం చేయాలని అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన ప్రకారం 12,000 రూపాయల ఆర్థిక సాయం తక్షణమే మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు, ఇట్టి నిరసన కార్యక్రమంలో జమ్మికుంట టౌన్ ప్రెసిడెంట్ మారపల్లి శ్రీనివాస్, హుజురాబాద్ నుండి జమ్మికుంట రూటు టౌన్ ప్రెసిడెంట్ గుడ్ల కిట్టయ్య, కొత్తపల్లి ఆటో యూనియన్ ప్రెసిడెంట్ మంథిని శ్రీహరి, వైస్ ప్రెసిడెంట్ ధరుగుల కుమార్, క్యాషియర్ నేరెళ్ల రంజిత్, మరియు డ్రైవర్స్ ఎండి హబీబ్ , కే శ్రీనాథ్, బి మల్లేష్ ఎం సుక్కయ్య, కే.ప్రవీణ్, తదితరులు డ్రైవర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

# పట్టుకెళ్ళారు కాల్చి చంపారు

## మావోయిస్టు మల్లయ్య భార్య మీన



**కమాన్ పూర్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 07:** తన భర్త అయిన మావోయిస్టు ఏ గోల మల్లయ్యను పోలీసులు పట్టుకెళ్ళి కాల్చి చంపారని ఆయన భార్య మీనా ఆరోపించింది. శనివారం ఏ గోలపు మల్లయ్య మృతదేహం వద్ద ఆమె మాట్లాడుతూ...ఒక ద్రోహి కి పోలీసులు మచ్చిక చేసుకుని అతనికి డబ్బులు ఆశ చూపి భోజనంలో విషం కలిపి ఇవ్వాలని పోలీసులు అతనికి చెప్పారు. అతను డబ్బు ఆశతో భోజనంలో విషం కలిపి దళానికి ఇవ్వగా వారు స్పృహతప్పడంతో పోలీసులు వారిని ఏడుగురిని ఒకరోజు ఇంటరాగేషణ్ చిత్రహింసలు చేసి ములుగు జిల్లా ఏటూరు నాగారం చల్పాక అడవుల్లో చంపడం జరిగిందని ఆరోపించారు. ఒకవేళ నిజమైన ఎన్కౌంటర్ జరిగితే పోలీసులకు గాయాలు ఎందుకు కాలేదని ఆమె ప్రశ్నించారు. తన భర్త మృతి పై పోరాటం చేస్తానని ఆమె హెచ్చరించారు. ఈ బూటకపు ఎన్కౌంటర్ పై కోర్టు వారు పూర్తిగా నిజ నిజాలు బయటికి చేయాలని ఆమె అన్నారు.

# ముగిసిన 'ఏగోలపు' ప్రస్థానం...

**అంతిమయాత్రలో పాల్గొన్న పౌర హక్కుల సంఘాలు.**
**మల్లయ్య మృతితో మూగబోయిన రానాపూర్.**
**విప్లవ నినాదాలతో దద్దరిల్లిన రానాపూర్.**





**కమాన్ పూర్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 07:** భూమి భూమి బుక్తి కోసం 1995లో నాటి సిపిఐ ఎం ఎల్ పీపుల్స్ వార్ పార్టీలో 1995లో చేరిన ఏ గోలపు మల్లయ్య ఏలియాస్ మధు 46 నేటి సిపిఐ ఎంఎల్ మావోయిస్టు దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ కమిటీ కార్యదర్శిగా, ప్లాటు కమాండర్ గా పనిచేయడంతో పాటు పెద్దపల్లి పెద్దపల్లి మహాదేవపూర్ ఏటూరు నాగారం ప్రాంతాల్లో పార్టీ అభివృద్ధి కొరకు ఉద్యమ విస్తరణ కోసం తెలంగాణ ప్రాంతానికి వచ్చి ఈనెల1 ములుగు జిల్లా ఏటూరు నాగారంకు వచ్చి చల్పాక అడవుల్లో జరిగిన ఎదురు కాల్పుల్లో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు మల్లయ్య మృతదేహాన్ని శుక్రవారం రాత్రి శుక్రవారం రాత్రి ఇంటికి తీసుకువచ్చి స్వగ్రామం రానాపూర్ కు తీసుకొస్తారు. మృతదేహాన్ని ప్రజాసంఘాల నాయకులు పలు ప్రజాసంఘాల నాయకులు, పౌర హక్కుల సంఘం నాయకులు అమరు వీరుల కమిటీ బంధుమిత్రుల కమిటీ నాయకులు, తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకులు, దళిత లిబరేషన్ ఫ్రంట్ నాయకులు సందర్శించి నివాళులర్పించారు. శనివారం జరిగిన మల్లయ్య మల్లయ్య అంతిమయాత్రలో పాల్గొన్న వారు జోహార్ అమరవీరులకు పోరాడుదాం పోరాడుదాం సమా సమాజ సాపన కోసం పోరాడుదాం పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప నినాదాలతో రానాపూర్ రానాపూర్ దద్దరిల్లింది. గ్రామస్తుల కుటుంబ సభ్యుల రోదనతో గ్రామం మూగపో యింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా జిల్లా పౌరహక్కుల ప్రధానకార్యదర్శి మాదరవేణి కుమారస్వామి మాట్లాడుతూ శిల్పాక అడవుల్లో జరిగినది ఎదురు కాల్పులు ఏమాత్రం కాదని ఒక ద్రోహి ఇచ్చిన సమాచారంతో ఆహారంలో విష పదార్థం ప్రయోగించి స్పృహ కోల్పోయిన తర్వాత పట్టుకెళ్ళి తీవ్ర చిత్రహింసలు పెట్టి పోలీసులు సమీపము నుండి కాల్చి చంపి ఎన్కౌంటర్ అని బూటకపు ప్రచారాన్ని తెర లేపారని అన్నారు. దండకారణ్యంలో ఉన్న అపారమైన ఖనిజ సంపదనులకు అంబానీలకు అప్పజెప్పడానికి గిరిజనులను తరలించే పాత్రలో భాగంగా అక్కడి గిరిజనులకు వెళ్లగొట్టేందుకు పథకం పని వారికి మద్దతు పలుకుతున్న మావో యి స్టులను ఏరిపారేసే కుట్రలో భాగంగానే మోడీ అమీషాలు చేస్తున్న ఏకపక్ష కాల్పుల్లో భాగంగానే నేడు జరుగుతున్న బూటకపు ఎన్కౌంటర్ల ను నిలిపివేయా లని ప్రజలు, ప్రజాస్వామికవాదులు, బుద్ధి జీవులు బుద్ధి జీవులు , మేధావులు ముక్తకంఠంతో ఖండించాలని ఆయన అన్నారు.

# ఏ గోలపు మల్లయ్య అంతిమయాత్ర ఊరేగింపు

**ఎర్రజెండాలతో రెప రెప లాడిన రానాపూర్**
**కన్నీరు మున్నీరైన గ్రామ ప్రజలు**



**కమాన్ పూర్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 07:** ఆ గ్రామంలో ప్రతి ఇంటికి తాళం... ఊరంతా ఎర్రజెండాలతో కదిలిన వేళ.. అమరుడైన వేగోళపు మల్లయ్య శవ యాత్ర అమర్హై నినాదాలతో హోరెత్తిన రాణాపూర్.. పెద్దపల్లి జిల్లా ఉమ్మడి కమాన్ పూర్ ప్రస్తుత పాలకుర్తి మండలం రానాపూర్ గ్రామంలో అశ్రునయనాల మధ్య మావోయిస్టు వేగోళము మల్లయ్య అంతిమయాత్ర కొనసాగింది. భారీ ఎత్తున జన సమూహం మధ్య ఎర్రజెండాలు రెపరెపలాడగా గ్రామమంతా ఎర్ర సముద్రంలో మారింది. విప్లవ గీతాల మధ్య మల్లయ్యను రానాపూర్ గ్రామంలోని దేవనపల్లె నడింపల్లి ఎస్సీ కాలనీ తదితర ప్రాంతాల్లో భారీ ఎత్తున ఊరేగించారు. మధ్యలో విప్లవ గీతాలతో ఆలపిస్తూ గ్రామంలోని పురవీధుల్లో మల్లయ్య శివయాత్ర కొనసాగింది. గ్రామంలోని ప్రజలంతా తమ తమ ఇండ్లకు తాళాలు వేసుకొని మల్లయ్య శవయాత్రలో పాల్గొన్నారు. ఎటు చూసినా గ్రామంలో ప్రజలు మౌనం తప్ప కన్నీరు తప్ప ఏమి కనిపించడం లేదు. దూర ప్రాంతాల నుండి మాజీ మావోయిస్టులు పౌరహక్కుల నేతలు తదితరులు హాజరై అంతిమయాత్రలో పాల్గొన్నారు. మల్లయ్య అమర్హై అంటూ నినాదాలు చేశారు. రానాపూర్ గ్రామంలో నిశ్శబ్ద వాతావరణం నెలకొంది. అంతిమయాత్ర చెరువు కట్ట వరకు కొనసాగింది. ఎటు చూసినా మహిళలు కన్నీటి పర్యంతం తప్ప ఏమీ కనిపించడం లేదు. మల్లయ్య అంతిమయాత్ర అశ్రునయనాల మధ్య కొనసాగింది. అలాగే మల్లయ్య భార్య మీనా ట్రాక్టర్ ఇంజన్ పై కూర్చొని ఊరేగింపులో పాల్గొన్నది.

# వైసీపీ బాధ్యతలు విజయమ్మకు అప్పగించాలి

**రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ**

**అమరావతి, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 07:** వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డిపై రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ విమర్శలు గుప్పించారు. విజయసాయి చీప్ ట్వీట్స్ పెట్టడం సరికాదని ఆమె విమర్శించారు. సీపోర్టు అక్రమాలు, రేషన్ మాఫియాను తప్పుదారి పట్టించడం కోసమే ఆయన ట్వీట్స్ చేస్తున్నారని అన్నారు. ఇలాగే ఉంటే వచ్చేసరి వైసీపీకి 11 సీట్లు కూడా రావని ఎద్దేవా చేశారు. ఇటీవల వైసీపీకి రాజీనామా చేసిన వాసిరెడ్డి పద్మ.. శనివారం ఉదయం విజయవాడ ఎంపీ కేశినేని చిన్నిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వాసిరెడ్డి పద్మ మాట్లాడుతూ.. విజయసాయి సలహాతోనే వైసీపీ ఓటమి పాలైందని ఆరోపించారు. వైసీపీ బాధ్యతలు విజయమ్మకు అప్పగించాలని సూచించారు. ఇటీవల వాసిరెడ్డి పద్మ వైసీపీని వీడారు. ఆ సమయంలో వైసీపీ చీఫ్ వైఎస్ జగన్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీలో కష్టపడిన వారికోసం జగన్ ఇప్పుడు గుడ్‌బుక్, ప్రమోషన్లు అని అంటున్నారని వాసిరెడ్డి పద్మ చెప్పారు. నాయకులు, కార్యకర్తల కోసం ఉండాల్సింది గుడ్‌బుక్ కాదు.. గుండె బుక్ అని స్పష్టం చేశారు. వారికి ప్రమోషన్లు అనే పదం వాడటానికి రాజకీయ పార్టీ వ్యాపార కంపెనీ కాదు అని అన్నారు. ప్రాణాలు పెట్టిన కార్యకర్తలు అవసరం లేదనుకునే జగన్.. గుడ్‌బుక్ పేరుతో మరోసారి మోసంచేయడానికి సిద్ధపడుతున్నారని మండిపడ్డారు. జగన్‌కు పార్టీని నడిపించడంలో బాధ్యత లేదని.. పరిపాలన చేయడంలో బాధ్యత లేదని.. సమాజం పట్ల అంతకన్నా బాధ్యత లేదని వాసిరెడ్డి పద్మ విమర్శించారు. అప్రజాస్వామిక పద్ధతులు, నియంతృత్వ ధోరణులు ఉన్న నాయకుడిని ప్రజలు మెచ్చుకోరని గత ఎన్నికల తీర్పు స్పష్టంచేసిందని అన్నారు. వ్యక్తిగతంగా విధానాల పరంగా అనేక సందర్భాల్లో అసంతృప్తి ఉన్నప్పటికీ ఒక నిబద్ధత కలిగిన నాయకురాలిగా పార్టీలో పనిచేశానని వాసిరెడ్డి పద్మ తెలిపారు. ప్రజా తీర్పు తర్వాత అనేక విషయాలు సమీక్షించుకుని అంతర్మథనం చెంది వైసీపీని వీడాలని నిర్ణయం తీసుకున్నానని తెలిపారు.



సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీ ఇటీవల సమర్పించిన మధ్యంతర నివేదిక దేశంలో నెలకొన్న వ్యవసాయ సంక్షోభాన్ని కళ్ళకు కట్టినట్టు చూపింది. సమస్యల వలయంలో చిక్కుకున్న అన్నదాతలు, వ్యవసాయ కార్మికులు ఆత్మహత్యల బాట పడుతున్న తీరును సోదాహరణంగా ఈ నివేదిక వివరించింది. అన్నదాతలే ఈసురోమంటుంటే వారి మీద ఆధారపడ్డ వ్యవసాయ కార్మికుల కుటుంబాల పరిస్థితి ఎలా బావుంటుందని ప్రశ్నించింది. దేశ వ్యాప్తంగా రైతులు, వ్యవసాయ కార్మికుల బలవన్మరణాలు పెరిగిపోతుండటానికి ఇదొక ముఖ్య కారణమని ఆ నివేదిక కుండ బద్దలు కొట్టింది. ఈ పరిస్థితిని తక్షణమే మార్చాలని పేర్కొనడంతో పాటు, దానికి అవసరమైన కనీస చర్యలనూ సూచించింది. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడంతో పాటు, దేశ వ్యాప్తంగా తక్షణమే రైతులకు రుణమాఫీ అమలు చేయడం ఈ కమిటీ చేసిన సూచనల్లో అత్యంత కీలకమైనవి. వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థను మెరుగుపరచడం, సేంద్రీయ వ్యవసాయాన్ని, పంటల వైవిధ్యీకరణను ప్రోత్సహించడంతో పాటు వ్యవసాయ కార్మికుల పరిస్థితిని మెరుగుపరిచేందుకు ఉపాధిహామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని చెప్పింది. ఇంత కీలకమైన ఈ సిఫార్సులకు మీడియాలో పెద్దగా ప్రాధాన్యత లభించకపోవడం ఆశ్చర్యకరమైన విషయం.గత నెల రెండవ తేదీన పంజాబ్-హర్యానా హైకోర్టుకు చెందిన రిటైర్డ్ న్యాయమూర్తి నవాబ్‌సింగ్ అధ్యక్షతన ఈ ఉన్నత స్థాయి కమిటీని సుప్రీంకోర్టు ఏర్పాటు చేసింది. వ్యవసాయ రంగాన్ని అధ్యయనం చేసి సాధ్యమైనంత త్వరగా నివేదికను సమర్పించాలని ఈ కమిటీని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. సుప్రీం ఆదేశాల మేరకు పక్షం రోజుల్లోనే ప్రాథమిక పరిశీలనను పూర్తిచేసిన ఈ కమిటీ నవంబర్ 21వ తేదీన మధ్యంతర నివేదికను సమర్పించింది. వివిధ కేంద్ర ప్రభుత్వ శాఖలకు చెందిన మూడు దశాబ్దాల దేశ వ్యాప్త నివేదికలు, గణాంకాలను ఈ కమిటీ పరిశీలించింది. పంజాబ్-వ్యవసాయం మీదనే ఆధారపడిన రైతులు రోజుకు 27 రూపాయలు మాత్రమే సంపాదిస్తున్నట్లు కమిటీ తేల్చింది. జాతీయ సర్వేతో పాటు నాబార్డు నివేదికలు, గ్రామీణ భారతంలోని వ్యవసాయ కమతాలు, పశుసంపదకు సంబంధించిన కేంద్ర ప్రభుత్వ రికార్డులను పరిశీలించి రైతుల ఆదాయంపై ఈ నిర్ధారణకు వచ్చిన కమిటీ 'ఇంత తక్కువ ఆదాయంతో జీవనాన్ని కొనసాగించడం అసాధ్యం. ఇదే వారిని ఆత్మహత్యల వైపు నడిపిస్తోంది' అని పేర్కొంది. దేశ వ్యాప్తంగా ఉన్న మొత్తం కార్మికుల్లో 46 శాతం మంది ఇప్పటికీ వ్యవసాయం మీదనే ఆధారపడి ఉన్నారని, ఆదాయంలో వారి వాటా కేవలం 15 శాతమేనని తెలిపింది. వ్యవసాయ కార్మిక కుటుంబాల్లో నిరుద్యోగులుగా ఉన్న వారు, జీతం లేకుండానే కుటుంబం తరపున రెక్కలు ముక్కలు చేసుకుంటున్న వారి సంఖ్య కూడా గణనీయంగానే ఉందని కమిటీ పేర్కొనడం గమనార్హం. ఇది ఏదో రూపంలో కొనసాగుతున్న వెట్టిచాకిరీకి నిదర్శనం.తమ సమస్యల పరిష్కారం కోసం సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతాంగం దేశ వ్యాప్త ఆందోళనకు తిరిగి సిద్ధమౌతున్న నేపథ్యంలో ఈ నివేదిక వెలువడటం ప్రాధాన్యత నంతరించుకుంది. కొన్ని సంవత్సరాలుగా రైతాంగం ఏదైతే చెబుతుందో దాదాపుగా అవే అంశాలు అంతే తీవ్రతతో ఈ నివేదికలోనూ కనిపించడం క్షేత్రస్థాయిలో నెలకొన్న దుస్థితికి దర్పణం పడుతోంది. కేంద్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణం రైతుల సమస్యలను పరిష్కరించడంపై దృష్టి సారించాలి. సుప్రీంకోర్టు ఉన్నత స్థాయి కమిటీ సిఫార్సు చేసిన, రైతాంగం ఎప్పటి నుండో డిమాండ్ చేస్తున్న కనీస మద్దతు ధరకు చట్టబద్ధత, రుణ మాఫీ వంటి చర్యలకు తక్షణం శ్రీకారం చుట్టాలి. లేని పక్షంలో అన్నదాతలకు అండగా అఖిల భారతావని ఉద్యమించక తప్పదు.



**మహబూబాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 07:** మహబూబాబాద్ జిల్లా కు ఇటీవల ట్రైనింగ్ పూర్తి చేసుకొని వచ్చిన పోలీస్ సిబ్బంది జిల్లా పోలీస్ కార్యాలయం లో రిపోర్ట్ చేయడం జరిగింది. ఇందులో 13 మంది గ్రూప్ 4 పోటీ పరీక్ష రాసి సెలెక్ట్ అవ్వడం జరిగింది. గ్రూప్ 4 లొ సెలెక్ట్ అయినా ట్రైనింగ్ పోలీస్ కానిస్టేబుల్స్‌మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ని మర్యాద పూర్వకముగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూఒకసారి ఉద్యోగం వచ్చాక అంతటి తోనే ఆగి పోకూడదని తెలుపుతూ, ఆత్మవిశ్వాసం తో ముందుకు సాగాలని అన్నారు. ఇంకా పై స్థాయి ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తూనే ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమం లో ఆర్.ఐ అనిల్, గ్రూప్ 4 లొ సెలెక్ట్ అయినా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వల్పకాలంలోనే మూడుసార్లు భూకంపం

న్యూఢిల్లీ, : హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాన్ని వరుస భూకంపాలు వణికించాయి. మండి జిల్లాలో శనివారం తెల్లవారుజామున 2:26 గంటల ప్రాంతంలో భూకంపం సంభవించింది. స్వల్ప వ్యవధిలోనే మూడు సార్లు భూమి కంపించింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 3.3గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. భూమికి ఐదు కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్లు తెలిపింది. వరుస ప్రకంపనలతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. నిద్ర నుంచి ఉలిక్కిపడి లేచి ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. అయితే, స్వల్ప స్థాయిలోనే ప్రకంపనలు నమోదు కావడంతో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదు. కాగా, తెలంగాణ రాష్ట్రంలోనూ మరోసారి భూకంపం సంభవించింది. మహబూబ్ నగర్ జిల్లాలోని కౌకుంట్లలో 3.0 తీవ్రతతో భూ ప్రకంపనలు నమోదయ్యాయి.

# ఎంఐజీలు,హెచ్ ఐజీల ఏర్పాటుకు సిద్ధం

**నెల్లూరు, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 07:** ఆంధ్రప్రదేశ్‌లో మధ్య తరగతి, ఉన్నతాదాయ వర్గాల కోసం పట్టణాభి?ద్ధి సంస్థల ఆధ్వర్యంలో గృహ నిర్మాణం, లే ఔట్లను అభివృద్ధి చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పట్టణాభివృద్ధి సంస్థల పరిధిలో భూముల్ని గుర్తించాలని ప్రభుత్వం ఆదేశించింది.ఏపీలో అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీల ఆధ్వర్యంలో ఇళ్ల నిర్మాణం, లేఅవుట్ల ను అభివృద్ధి చేసి అమ్మకాలు చేయడం ద్వారా ఆర్థికంగా పరిపుష్టి సాధించాలని మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రాంతాలకు సమీపంలో ఎంఐజీ(మిడిల్ ఇన్ కం గ్రూప్),హెచ్ ఐజీ(హయ్యర్ ఇన్ కం గ్రూప్)ఇళ్లను నిర్మించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ ఇళ్ల నిర్మాణం కోసం అవసరమైన భూమిని ఎంపిక చేయాలని అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలకు వైస్ చైర్మన్ లుగా ఉన్న ఆయా జిల్లాల జాయింట్ కలెక్టర్లకు సూచించారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హౌసింగ్ బోర్డుల ఆధ్వర్యంలో పట్టణాల్లో మధ్యతరగతి, అధిక ఆదాయ వర్గాల వారికి హౌసింగ్ బోర్డు కాలనీల నిర్మాణం జరిగేది. క్రమేణా హౌసింగ్ బోర్డు కార్యకలాపాలు తగ్గిపోయాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారాలతో అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీల్లో కేవలం లే ఔట్ల అనుమతులు మంజూరు చేయడానికి పరిమితం అయ్యాయి.ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీల పరిధిలో లే ఔట్లతో పాటు ఇళ?ల నిర్మాణం చేపట్టడం ద్వారా ఆదాయాన్ని సమకూర్చుకోవాలని భావిస్తోంది. స్థానిక పట్టణాభివృద్ధి సంస్థలు నేరుగా స్థలాలను అభివృద్ధి చేస్తే ప్రజలకు తక్కువ ధరలకు మౌలిక సదుపాయాలతో ఇళ్లు, ఇళ్ల స్థలాలు లభిస్తాయని యోచిస్తోంది.నెలాఖరులోగా స్థలం ఎంపిక పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి నారాయణ సూచించారు.ఇళ్ల నిర్మాణానికి సంబంధించి ఇతర రాష్ట్రల్లో అధ్యయనం చేయాలని, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీల వీసీలు,చైర్మన్ లకు సూచించారు. మున్సిపాల్టీల్లో చెత్త, తాగునీరు, డ్రైనేజి కాల్వలు, వరద నీటి కాల్వలు, వీధి లైట్లు, రోడ్లకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.ఆ తర్వాత పార్కులు ,లేఅవుట్లు, ఇళ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అర్బన్ అథారిటీలకు వచ్చే ఆదాయాన్ని సరైన మార్గంలో అవసరమైన వాటికి, ప్రజలకు ఉపయోగపడే వాటికి ఉపయోగించేలా ముందుకెళ్లాలన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేనందున స్వయంగా వనరులు సమీకరించడంపై దృష్టి సారించాలని సూచించారు. పట్టణ విస్తరణకు అనువైన ప్రదేశాల్లో ఇళ్ల నిర్మాణం చేపట్టి అందుబాటులో ధర పెట్టడం ద్వారా సామాన్యులకు ఉపయోగపడటంతో పాటు మంచిపేరు వస్తుందన్నారు.మూడు యూడీఏల పరిధిలో ఎక్కడెక్కడ స్థలం లభ్యత ఉందనే వివరాలను ఆయా జిల్లాల జేసీలు వివరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీలను బలోపేతం చేసేలా జిల్లాల జాయింట్ కలెక్టర్లను వైస్ ఛైర్మన్ లుగా నియమించింది. అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలకు నోడల్ ఆఫీసర్ గా పట్టణ ప్రణాళికా విభాగం డైరెక్టర్ ను నియమిస్తున్నట్లు మంత్రి తెలిపారు.

# 48 గంటల్లో ధాన్యం డబ్బులు



**విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 07:** ఏపీలో ధాన్యం కొనుగోలుపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ధాన్యం కొనుగోలులో ఏ ఒక్కరైతు ఇబ్బంది పడకూడదని స్పష్టం చేశారు. నిర్లక్ష్యంగాఉండే అధికారులు, ఉద్యోగులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటివరకు 10.59 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరిగిందని, ధాన్యం సేకరించిన 48 గంటల్లోనే రైతులకు నగదు అందిస్తున్నామని చంద్రబాబు వెల్లడించారు. 1.51 లక్షల మంది రైతులకు రూ. 2,331 కోట్ల చెల్లింపులు జరిగినట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. గతేడాది ఈ సమయానికి.. 5.22 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే సేకరణ జరిగిందన్నారు. ఈ ఏడాది ఇప్పటికే 10.59 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం ఒక రికార్డు అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. భవిష్యత్తులోనూ రైతులకు ఇబ్బంది కలగకుండా కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు.వరి కోతలకు ఎక్కువగా యంత్రాలు ఉపయోగిస్తున్నారు. దీంతో ఒక్కసారిగా ధాన్యం మిల్లులకు రావడంతో రద్దీ ఎక్కువైంది. తేమ శాతంలో గందరగోళం ఏర్పడింది. నిబంధనల ప్రకారం తేమ శాతం 17 అయితే.. దీనికి మరో 5 శాతం కలిపి రైతులకు మద్దతు ధర తగ్గకుండా కొనుగోలు చేయాలని మిల్లర్లను ప్రభుత్వం ఆదేశించింది. రైతులను ఇబ్బంది పెట్టే దళారులపై చర్యలు తీసుకుంటున్నామని హెచ్చరించింది.ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఇటీవల కంకిపాడు మండలంలో ఆకస్మికంగా పర్యటించారు. ఖరీఫ్ ధాన్యం సేకరణ, నగదు చెల్లింపు ప్రక్రియపై రైతులు, అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులు తమ అవస్థలను మంత్రికి వివరించారు. మిల్లర్లు, వ్యాపారులు కుమ్మక్కై ధాన్యం ధరను తగ్గిస్తున్నారని వాపోయారు. అధికారులు చర్యలు తీసుకోవడం లేదని చెప్పారు. తేమ నెపంతో మద్దతు ధర కంటే మూడు వందల మేర తగ్గించారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై మంత్రి మనోహర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.2024-25 ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోళ్లపై ఏపీ ప్రభుత్వం ఇటీవల మార్గదర్శకాలు విడుదల చేసింది. వికేంద్రీకరణ విధానంలో రైతు సేవా, ధాన్యం సేకరణ కేంద్రాలు, ఈ- పంట, ఈకేవైసీ ద్వారా కొనుగోళ్లు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. కామన్ వెరైటీ ధాన్యం కనీస మద్దతు ధర రూ. 2,300, గ్రేడ్ ఏ రకం కనీస మద్దతు రూ. 2,320 చెల్లించాలని స్పష్టం చేసింది. ఖరీఫ్ సీజన్‌లో 37లక్షల టన్నుల ధాన్యం సేకరణ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది.

## ఇందిరమ్మ ఇండ్ల యాప్ పై అధికారులు పూర్తి అవగాహన ఉండాలి.. కలెక్టర్

**ఖమ్మం, యదార్థవాది ప్రతినిధి, డిశంబర్ 07:** ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా క్షేత్ర స్థాయి డాటా సేకరణలో పొరపాట్లకు తావులేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తహసీల్దార్లు, ఎంపిడివో లు, ఎంపీవోలు, మునిసిపల్ కమిషనర్ లకు ఇందిరమ్మ ఇండ్ల యాప్ పై ఏర్పాటుచేసిన శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని, అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం ఒక బృహత్తర కార్యక్రమమని, తరతరాలుగా కుటుంబంలో మార్పు తెచ్చే కార్యక్రమమని అన్నారు. రొటీన్ కార్యక్రమంలా భావన వద్దని, ఒక పేదవారికి శాశ్వత ఇంటి హక్కు ఇస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. దరఖాస్తుల పరిశీలనలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కుటుంబం బిపిఎల్ కేటగిరి కి చెందినదై ఉండాలని, లబ్దిదారు స్వంత స్థలం కానీ, ప్రభుత్వం అందించిన స్థలం కానీ కల్గి ఉండాలన్నారు. లబ్దిదారు సదరు గ్రామం, యుఎల్బి లో నివాసం కల్గి ఉండాలన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల్లో సూచించిన మార్గదర్శకాల మేరకు ప్రాధాన్యత క్రమం చూపాలన్నారు. పేర్లు, ఇంటి నెంబర్లు, డాక్యుమెంట్ల నమోదులో స్పెల్లింగ్ తప్పులు దొర్లకుండా ఖచ్చితమైన డాటా పొందుపర్చాలన్నారు. ఏ ఏ ఆధారాలు తనిఖీ చేయాలో, ఏవి పొందుపర్చాలో పూర్తి అవగాహన ఉండాలన్నారు. దరఖాస్తుదారులకు ముందస్తుగా సమాచారం ఇచ్చి, ఏ ఏ వివరాలు, ఆధారాలు సిద్ధంగా ఉంచుకోవాలో అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామ పంచాయతీ, వార్డు కార్యాలయాల్లో ఇట్టి ఫ్లెక్సీలు ప్రదర్శించాలన్నారు. ముందస్తుగా రోజువారి, వారం వారి షెడ్యూల్ రూపొందించి, విస్తృత ప్రచారం చేయాలని ప్రజల్లో షెడ్యూల్ చేరుకునేలా చూడాలని అన్నారు.

# కృష్ణదాస్ కు ఉచ్చు బిగిసినట్టేనా

**శ్రీకాకుళం, యదార్థవాది ప్రతినిధి, డిశంబర్ 07:** ఉద్యోగి అనతి కాలంలోనే కోట్లకు పడగలెత్తడం శ్రీకాకుళం జిల్లాలో హాట్ టాపిక్ గా మారింది. ఐదేళ్ల వ్యవధిలోనే ఊహించని స్థాయిలో ఆస్తులు కూడబెట్టటం ప్రతి ఒక్కరినీ అశ్చర్యానికి గురిచేస్తుంది. అది కూడా ఒక డిప్యూటీ సీఎం దగ్గర పీఏగా పనిచేసిన మామూలు ఉద్యోగి.. కోట్లు సంపాదించుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఇప్పుడా వ్యవహారం మాజీ ఉప ముఖ్యమంత్రికి తలనొప్పిగా మారిందంటున్నారు..గుండా మురళి 2016 లో శ్రీకాకుళం జిల్లా బుడితి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం లో ల్యాబ్ అసిస్టెంట్ గా ఉద్యోగనీ లో చేరాడు. మూడేళ్ళ తరువాత 2019 లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. .వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత అప్పటి నరసన్నపేట వైసీపీ శాసన సభ్యుడు, డిప్యూటీ సిఎం ధర్మాన కృష్ణదాస్ దగ్గర వ్యక్తిగత సహాయకుడి చేరాడు.. అప్పటి నుంచే మురళి వ్యవహార శైలి లో మార్పువచ్చిందనే వాదన వైసీపీ వర్గాల్లోనే వినిపిస్తునీది.ధర్మాన కృష్ణదాస్ దగ్గర పీఏగా చేసినంత కాలం ఉద్యోగాల ఇప్పిస్తానని మురళి డబ్బులు వసూలు చేసేవాడన్న ఆరోపణలు ఉన్నాయి. ఇసుక దందాలు, అభివృద్ధి పనుల్లో కమిషన్లు వసూలు చేసేవాడని మురళి వైసీపీ నాయకులే ఆరోపణలు గుప్పిస్తున్నారు. మరో వైపు వికలాంగుల పేరు మీద అనర్హులకు పింఛన్లు ఇప్పించారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. అంతటితో ఆగకుండా ఎంపీటీసీలు, పలు శాఖలకు చెందిన చైర్మన్లు వద్ద కూడా కమిషన్లు వసూలు చేసేవాడని సొంత పార్టీ వాళ్లే ఆరోపిస్తున్నారుఐదేళ్ల లో అలా అడ్డగోలుగా సంపాదించిన డబ్బుతోనే చిన్న ల్యాబ్ టెక్నీషియన్ నుంచి మురళి బిలియనీర్‌గా ఎదిగాడని వైసీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సొంత పార్టీకి చెందిన వాళ్ళు ఏదైనా పనిమీద ధర్మాన కృష్ణదాస్ దగ్గరకు వస్తే పీఏ చేయి తడిపితే తప్ప.. పెద్దాయనను కలవటం సాధ్యమయ్యేది కాదంట. ఈ విధంగా సంపాదించిన డబ్బుతోనే అనతి కాలంలోనే మురళి కుబేరుడిగా మారిన మురళి పాపాలు ఏసీబీ దాడులతో పండాయంటున్నారు మాజీ డిప్యూటీ సిఎం ధర్మాన కృష్ణదాస్ వద్ద గతంలో ప్రభుత్వ పీఏగా చేసిన గొండు మురళి ఆస్తులపై ఏసీబీ రైడ్స్ నిర్వహించింది. ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయన్న ఆరోపణల నేపథ్యంలో శాఖ, శ్రీకాకుళం జిల్లాలో మొత్తం ఆరు చోట్ల సోదాలు నిర్వహించారు ఏసీబీ అధికారులు. కృష్ణ దాసు ఎమ్మెల్యేగా, డిప్యూటీ సీఎంగా ఉన్న సమయంలో సుదీర్ఘకాలం ఆయన వద్ద మురళీ పీఏగా పని చేశారు. కృష్ణ దాస్‌కి సన్నిహితుడిగా మెలిగారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు తన మాతృశాఖ అయిన వైద్య ఆరోగ్యశాఖలోకి వెళ్లిపోయారుప్రస్తుతం శ్రీకాకుళం జిల్లాలోని బుడితి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఓ సాధారణ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్న మురళీ ఆస్తుల వివరాలు చూస్తే కళ్లు తిరిగాల్సిందే. గొండు మురళికి చెందిన 20 ఎకరాలకు పైగా భూమి, విశాఖ, శ్రీకాకుళం సహా పలు ప్రాంతాల్లో పలు ప్లాట్లు, ఫ్లాట్లకు సంబంధించిన డాక్యుమెంట్లు, కిలో బంగారు ఆభరణాలు, 11.36 కిలోల వెండి వస్తువులు తదితరాలను ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వాటి మార్కెట్ విలువ రూ.70 కోట్లకు పైగా ఉంటుందని అంచనా. ఈ నేపథ్యంలో ఆయనను అరెస్టు చేశారు.అసలు ఐదేళ్లు పీఏగా తన దగ్గరే ఉన్న వ్యక్తి ఇలా అక్రమ మార్గంలో డబ్బులు సంపాదిస్తే..మాజీ మంత్రి ధర్మాన కృష్ణ దాస్ కు తెలియకుండా ఎలా ఉంటుందన్న చర్చ శ్రీకాకుళం జిల్లాలో జోరుగా నడుస్తుంది. లేందంటే చూసి చూడనట్లు కృష్ణదాస్ వదిలేసారా..?.. అదీ కాకుంటే బినామీ వ్యవహారమా? అని సొంత పార్టీ వాళ్లే అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అసలు ఇదంతా ధర్మాన కృష్ణదాస్‌కు తెలియకుండా జరిగిందంటే నమ్మలేకపోతున్నామం టున్నారుమురళి వ్యవహారంతో కృష్ణదాస్ తర్జన భర్జన పడుతున్నారంట.. మురళి ముడుపుల వ్యహారం ఆదిలోనే గుర్తించి కట్టడి చేసిఉంటే.. బాగుండేదని తన అనుయాయులు దగ్గర వాపోతున్నారంట .. మాజీ పీఏ వ్యవహారం చివరకి తనకే తల నొప్పిగా మారిందని మథనపడుతున్నారంట.. మురళీ దగ్గరే అన్ని కోట్ల ఆస్తులు గుర్తించడంతో కృష్ణదాస్‌పై కూడా ఏసీబీ దృష్టి సారించిందనే వార్తలు జిల్లాలో గుప్పు మంటున్నాయి? పీ ఎ కోట్లకు పడగెత్తితే ..అమాత్యుల సంగతి ఏంటా అన్న వాదనలు వినిపిస్తున్నాయిఆ క్రమంలో తప్పు చేసిన వాళ్లకు శిక్ష పడాల్సిందేనని ధర్మాన కృష్ణదాస్ అంటున్నారు. కానీ ప్రభుత్వం కక్ష సాధింపుకు చర్యలకు దిగితే అది కరెక్ట్ కాదంట. ఈ రోజు మీరు కక్షసాధింపులకు దిగితే.. రేపు మా ప్రభుత్వం వస్తుందని ఆయన హెచ్చరిస్తుండటం విశేషం. ఏదేమైనా తన పై ఏసీబీ దాడులు చేసుకోవచ్చని అంటున్నారట..తన తాత ముత్తాతలు నుంచి తమకు ఆస్తులు ఉన్నాయని . ఉన్న ఫలంగా తాము ఆస్తులు కూడా బెట్టలేదని కృష్ణ దాస్ చెప్తున్నారంట. అయిత బయటకి గంభీరంగా ఉన్నా.. ధర్మాన కృష్ణ దాస్ భయపడుతున్నట్లే కనిపిస్తుందని సన్నిహితులు అంటున్నారు. మరి చూడాలి మాజీ పీఏ నిర్వాకం ఈ మాజీ మంత్రిపై ఎలాంటి ప్రభావం చూపిస్తుందో?

హుస్నాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 7: సిద్దిపేట జిల్లా కొహెడ మండలం కేంద్రం నుండి శనిగరం రాజీవ్ రహదారి వరకు విస్తరణలో భాగంగా కొన్ని నెలల క్రితం డబుల్ రోడ్డు వేసారు తంగళ్ళపల్లి గ్రామం నుండి వెళ్తున్న ఈ రహదారి పై వాహన దారులు మితిమీరిన వేగముతో వెళ్తున్నారు. తంగళ్ళపల్లి గ్రామంలో ప్రధాన కూడలి దగ్గర రోడ్ ప్రక్కనే గల స్కూలు ముందర వేగనిరోదకాలు (స్పిడ్ బేకార్లు) వేయకపోవడంతో వాహనదారులు వేగంగా వెల్లడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి ,అంతేకాకుండా గ్రామ శివారులో పిల్లివాగు దగ్గర ప్రమాదకరమైన మూల మలుపులు ఉన్నాయి.ఇక్కడ గతంలో చాల ప్రమాదాలు జరిగాయి ఎంతో మంది గాయాలపాలయ్యారు, కోంత మంది మరణించారు ఇక్కడ కూడా ఎలాంటి ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయలేదు.అంతేకాకుండా లో లెవల్ పిల్లివాగు బిడ్జి ఇరుకుగా ఉండటం అక్కడే మూల మలుపులు ఉండటం వలన భవిష్యత్ లో ఇంకా ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది ఇట్టి విషయం కాంట్రాక్టర్ కు వివరించిన పలితం లేకపోయింది కాబట్టి సంబంధించిన అధికారులు ఇకనైనా చోరువ తీసుకుని ప్రమాద హెచ్చరిక బోర్డు లు ,వేగనిరోదకాలు ఏర్పాటు చేయాలని మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటి మాజి డైరెక్టర్ పిల్లి సంపత్ కుమార్ గౌడ్ , తంగళ్ళపల్లి గ్రామస్తులు కోరారు.

# విమర్శలు మాని అభివృద్ధి పై దృష్టి పెట్టు..



నిజామాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్7: నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ విమర్శలు మాని అభివృద్ధి పనుల మీద దృష్టి పెట్టాలని నూడా చైర్మన్ కేశ వేణు హితావ్ పలికారు. శనివారం ఆయన జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాపాలన సాగిస్తుంటే భస్మాసుర హస్తం అని వ్యాఖ్యలు చేయడం సరికాదని తెలిపారు. వన్ టైం వండర్ గా గెలిచిన ఎమ్మెల్యే ధనపాల్ అని ఆయన ఎద్దేవ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 80శాతం అభివృద్ధి జరిగిందని ఆ ఘనత కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని తెలిపారు. అర్బన్ ఎమ్మెల్యే ముఖ్యమంత్రితో సన్నిహితంగా ఉండి జిల్లా అభివృద్ధికి నిధులు తీసుకొచ్చి డెవలప్ చేయాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు ఎమ్మెల్యే నిత్యం విమర్శలు చేయడం సరికాదని ఈ సందర్భంగా ఆయన తెలిపారు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శంకుస్థాపన చేసిన రోడ్లన్నీ తానే చేసానని చెప్పుకోవడం సిగ్గుచేటు అని తెలిపారు. రెండోసారి అధికారంలోకి వచ్చిన జిల్లా ఎంపీ అరవింద్ నిజామాబాదును స్మార్ట్ సిటీగా ఎందుకు తీర్చిదిద్దలేదని ఆయన ప్రశ్నించారు. మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం పై బురద జల్లి మాటలు మాట్లాడితే ప్రజలే తగిన బుద్ధి చెప్తారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# యువజన కాంగ్రెస్ ఎన్నికలలో దామన్న ప్యానెల్ ఘన విజయం

సూర్యాపేట యదార్థవాది జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 7: యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గా ఎలిమినేటి అభినయ్, సూర్యాపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గా కరీమ్ బేగ్, పట్టణ అధ్యక్షులు గా బొడ్డు సాయి కృష్ణ ఘన విజయం సాధించారు. యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో మాజీ మంత్రి, నియోజకవర్గం ఇంఛార్జ్రాంరెడ్డి దామోదర్ రెడ్డి బలపరచిన ప్యానెల్ ఘన విజయం సాధించిందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్లు అన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గా ఎలిమినేటి అభినయ్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బేగ్ జావేద్ పట్టణ అధ్యక్షుడు బొడ్డు సాయి ఎన్నికయ్యారని తెలిపారు. అన్నారు. జిల్లా యూత్ కాంగ్రెస్ ఎన్నికలు ఆగస్టు, సెప్టెంబరు నెలలో ఆన్ లైన్ లో నిర్వహించగా దామన్న ప్యానల్ కు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో ఓట్లు వేసి గెలిపించారని వారు అన్నారు. యూత్ కాంగ్రెస్ ను 1960 లో అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ నెలకొల్పారని, మొదట సంజయ్ గాంధీ, తరువాత రాజీవ్ గాంధీ ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ కు నాయకత్వం వహించి, దేశ వ్యాప్తంగా యూత్ కాంగ్రెస్ ను విస్తరించారని వారు అన్నారు. రాంరెడ్డి దామోదర్ రెడ్డి యువజన కాంగ్రెస్ నుంచి కోశాధికారిగా పనిచేసి రెండుసార్లు మంత్రిగా ఐదు సార్లు ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ నుండి ఎన్నికయ్యారని గుర్తు చేశారు. సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గా పోటీ చేసిన ఎలిమినేటి అభినయ్ ఘన విజయం సాధించడానికి సహకరించిన రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు శ్రీ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, మాజీమంత్రి వర్యులు సూర్యాపేట నియోజకవర్గ




కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి, ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ,రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు, డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, పిసిసి సభ్యులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కుమ్మరికుంట్ల వేణుగోపాల్, తాజా మాజీ అధ్యక్షుడు, మున్సిపల్ కౌన్సిలర్ లిబైరు శైలేందేర్ గౌడ్లకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ చింతమల్ల రమేష్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి నాగుల వాసు, సేవాదళ్ చీఫ్ ఆలేటి మాణిక్యం, కౌన్సిలర్ గండూరి రమేష్, తదితరులు పాల్గొన్నారు. యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నల్లెడ మాధవ రెడ్డి, మండల అధ్యక్షులుగా సూర్యాపేట దంతాల నరేష్, చివ్వెంల సమీర్, పెన్ పహాడ్ భూక్యా శివనాయక్, ఆత్మకూరు మల్లె పాక అనిల్, జిల్లా కార్యదర్శులుగా చెరకు మణికంత, కోడి కుమార స్వామి, బాణాల పవన్, ఉపాధ్యక్షులు గా నారాయణ శ్రావ్య రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు గా మీసాల దేవేందర్, జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఎండి అక్రం విజయం సాధించారు.

# అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్

హుస్నాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 7: సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని బస్వాపూర్ గ్రామ శివారులో నుంచి నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ భూమిలో అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్ పోలీసులు, రెవిన్యూ అధికారులు పట్టుకున్నారు. శనివారం ఉదయం ఎలాంటి అనుమతులు లేకుండా ప్రోక్లైన్ తో రెండు టిప్పర్లలో మట్టి ని తరలితున్నారనీ స్థానికుల పిర్యాదుతో పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి ఒక టిప్పర్ ని పోలీస్ స్టేషన్ కు తరలించారు. మరో టిప్పర్ అధికారులకు దొరకకుంట వెళ్ళిపోయింది.కాగా ప్రోక్లైన్ సంఘటన స్థలంలోనే ఉంది.





సూర్యాపేట, యదార్థవాది జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 7: మణప్పురం గోల్డ్ లోన్ సంస్థలో కుదువ పెట్టిన బంగారాన్ని 40 రోజుల్లో 8 సార్లు రుద్ది రుద్ది అరగదీయడంతో పాటు నగను చెడగొట్టారని బాధితులు శనివారం మణప్పురం గోల్డ్ లోన్ సంస్థ ముందు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా బాధితుడు యర్రంశెట్టి గూడెం గ్రామానికి చెందిన నాగ బ్రహ్మచారి మాట్లాడుతూ తాను తయారు చేసిన మంగళసూత్రం తాడు సుమారు మూడున్నర తులాలును మనపురం గోల్డ్ లోన్ సంస్థలో పెట్టి 1,70,000 రుణంగా తీసుకున్నట్లు తెలిపారు. 40 రోజుల తర్వాత వినియోగదారుడికి బంగారు నగను ఇద్దామని గోల్డ్ లోన్ సంస్థలు విడిపించేందుకు వెళ్లానని తెలిపారు. సంస్థలు రుణం మొత్తం కట్టి నగదును విడిపించుకుని వెళ్లి చూస్తే మొత్తం ఎనిమిది చోట్ల రుద్దినట్టు కనిపించిందని తెలిపారు. తాము రుణం తీసుకునేటప్పుడు ఒకసారి మాత్రమే రుద్దారని తర్వాత ఎనిమిది సార్లు రుద్దడంతో అవాక్కై సంస్థ వద్దకు వెళ్లి అడిగితే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని తెలిపారు. మాకు వారానికి ఒకసారి ఆడిట్ ఉంటుంది మేము అలాగే రుద్ది చెక్ చేస్తామని నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారు ఇలా రుద్దడంతో బంగారు నగ పూర్తిగా చెడిపోయిందని దీంతో తాను ఇవ్వాల్సిన వినియోగదారుడు కొత్త నగరం చేసి ఇవ్వమని అంటున్నట్లు తెలిపారు. కొత్త నగను చేసేందుకు ప్రస్తుతం మూడు గ్రాముల బంగారం అధికంగా అవసరం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేశానని తనకు తగిన న్యాయం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

# నిజామాబాద్ రూరల్ ఆర్ టి ఐ

## అధ్యక్షులుగా తొర్లి కొండ వంశీ నియామకం



నిజామాబాద్ రూరల్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్7: నిజామాబాద్ జిల్లా లో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం సమాచార హక్కు రక్షణ చట్టం (ఆర్.టి.ఐ)అధ్యక్షులు గా తొర్లికొండ వంశీ నియామకం అయ్యారు.శనివారం డిచ్ పల్లి లో ఆయనకు ఆర్.టి.ఐ జిల్లా జాయింట్ సెక్రెటరీ.చౌకీ. వెంకటేష్ నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా తొర్లి కొండ.వంశీ మాట్లాడుతూ...సమాచార హక్కు రక్షణ చట్టం పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని చట్టం పై గ్రామీణ ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో సమాచార హక్కు రక్షణ చట్టం జిల్లా ప్రతినిధులు పాల్గొన్నారు.




గ్రామంలో జరిగిన సంఘటన. ఆదివాసి నాయకపోడ్ కులానికి చెందిన 4వ తరగతి చదువుతున్న రుచికా గత 10 రోజుల క్రితం నిజామాబాదు లో ఒక ప్రైవేట్ హాస్పిటలు లో అనారోగ్యంతో చికిత్స పొందుతూ మరణించడం జరిగింది, రిషిత తండ్రి నవీన్ పాప గర్భంలో ఉన్నప్పుడే ప్రమాదంలో చనిపోయినందున ఆమె తల్లి పాపను అల్లారు ముద్దుగా పెంచుతూ అందరినీ పాప లో చూసుకుంటూ కంటికి రెప్పలా కాపాడుకుంది. విధి వెక్కిరించింది.. బాలిక అనారోగ్యంతో చనిపోవడం. ఏమి చేయలేని తల్లిది కటిక పేదరికం ఎంత ఖర్చు పెట్టినా పాపను బతికించుకోలేని పరిస్థితి. ఈ సంఘటన పలువురిని కంటతడి పెట్టించింది.. బాలిక తల్లి ఆదివాసి నాయకపొడ్ తెలుగు రాష్ట్రల్లో ఉన్న ఆదివాసి నాయకపోడ్ ఉద్యోగస్తులు కులస్తులు మరియు ముషీర్ నగర్ గ్రామస్తులు ఆమె దీన పరిస్థితి, పేదరికంను వాట్సాప్ గ్రూపులలో చూసి ఆపదలో మేము సైతం అని ముందుకు వచ్చి తలకొంత సహాయం చేశారు. శనివారం అట్టి డబ్బులను సుమారు రూ. 62000/- ఆమె తల్లి స్రవంతికి ముషీర్ నగర్ గ్రామంలో నిజామాబాద్ జిల్లా ఆదివాసి నాయకపోడ్ సేవా సంఘం అధ్యక్షుడు గాండ్ల రామ్ చందర్, ఆదివాని నాయకపోడ్ ఉద్యోగుల సేవా సంఘం అధ్యక్షుడు పుట్ట రాజేశ్వర్. దాతలు అందరి తరపున ఆమెకు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గాండ్ల రామచందర్. మాట్లాడుతూ ఆదివాసి నాయకపోడు కులానికి చెందిన ఒక మహిళ ఆపదలో ఉన్నాదని తెలిసిన వెంటనే నాయకపోడ్ కులస్తులు, ఉద్యోగులు ముషీర్ నగర్ గ్రామానికి చెందిన యువకులు ముందుకు రావడం ఎంతో సంతోషం కలిగించిందని ఒక ఆపదలో ఉన్న మహిళను ఆర్థికంగా మానసికంగా ఆదుకోవడం ఎంతో మంచి పరిణామమని, మునుముందు కూడా ఇలాగనే ఆపదలో ఉన్న వారికి ఆదుకుందామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంబాద్ జిల్లా ఆదివాసి నాయకపోడ్ జిల్లా ఉపాధ్యక్షుడు, మూడ అశోక్, నిజాంబాద్ జిల్లా ఆదివాసి నాయక పోడ్ ఉద్యోగుల సేవా సంఘం ప్రధాన కార్యదర్శి కోసేదుగు రవి. ముషీర్ నగర్ గ్రామానికి చెందిన ఆదివాసి నాయకపోడ్ యువ నాయకుడు ధోని మోహన్. గ్రామస్తులు. గ్రామ యువకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అయ్యప్ప సామూహిక మహా పడిపూజ

## పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి



నిజామాబాద్ రూరల్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్7: నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రం లో ప్రభుత్వ పాఠశాల ఆవరణలో అంగరంగ వైభవంగా శ్రీ పూర్ణ పుష్కలాంబ సమేత హరిహరపుత్ర అయ్యప్ప స్వామి మహా పూజ, గణపతి పూజ, సుబ్రహ్మణ్యస్వామి పూజ కార్యక్రమం సామూహిక మహా పడిపూజకు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్.ఆర్.భూపతిరెడ్డి విచ్చేసి మహా పడిపూజలు పాల్గొన్నారు. ఈ పూజకు మండల కేంద్రంలో అన్ని గ్రామాల నుండి వేలాది మంది అయ్యప్ప స్వాములు రావడం జరిగింది. ఉదయం 10 గంటలకు అభిషేకములు, ఒంటిగంటకు పదునెట్టంబడి పూజ రెండు గంటలకు మహా బిక్ష ప్రసాదం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో మహిళలు, యువకులు,భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ధర్పల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆర్మూర్ చిన్న బాల్ రాజ్, గురు స్వాములు రామ్ రెడ్డి,గడ్డం తిరుపతిరెడ్డి, అంకం ఆనంద్, నూకల గంగాధర్,పాము నారాయణ,దువ్వ భూమేష్,అర్చకులు కులకర్ణి శ్రీనివాస్, గురులింగం శివయ్య ధర్పల్లి అయ్యప్ప సేవా సమితి, గ్రామ అభివృద్ధి కమిటీ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా నిల్వచేసిన రేషన్ బియ్యం పట్టివేత





నిజామాబాద్ రూరల్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్7: నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలంలోని ఎన్టీఆర్ కాలనీకి చెందిన ఓ వ్యక్తి అక్రమంగా నిలువ ఉంచిన పిడిఎస్ బియ్యం తరలిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు పోలీస్ వారు ఆ స్థలానికి చేరుకొని పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు తెలిపారు. అనంతరం సివిల్ సప్లై అధికారులకు సమాచారం ఇచ్చి కేసు నమోదు చేసి పిడిఎస్ బియ్యం ఎవరి దగ్గర కొని ఎవరికీ అమ్ముతున్నారు. అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు ధర్పల్లి ఎస్సై రామకృష్ణ తెలిపారు.



**( పెండ్యాల రామ్ కుమార్, మంథని ):** నారాయణ రావు పవార్ ఈయనే తెలంగాణ భగత్ సింగ్. రజాకార్ల ఆగడాలను అరికట్టాలంటే..నిజాంను అంత మొందించాలని ఉస్మాన్ అలిఖాన్ పై బాంబు దాడి చేసిన ధీరుడు. నారాయణ రావు పవార్ 1926, అక్టోబరు3న వరంగల్లులో జన్మించారు. నాలుగేళ్ల వయసులోనే తల్లిని కోల్పోయాడు..ఈయన తండ్రి పండరీనాథ్ బీదర్ జిల్లా నుంచి వరంగల్ కు వలస వచ్చాడు. పవార్ ప్రాథమిక చదువంతా వరంగల్ లోనే జరిగింది. ఎనిమిదో తరగతిలో ఉండగానే ఆర్య సమాజానికి దగ్గరయ్యాడు. పండిత్ రుద్రదేవ్, పండింత్ నరేంద్రజీలను తన గురువులుగా ప్రకటించుకున్నాడు.1944 లో ఇంటర్ పాసై లా కోర్సు చేయాలని అందులో చేరిన ఆర్థిక పరిస్థితుల కారణంగా దాన్ని కొనసాగించలేదు. రేషన్ డిపార్ట్ మెంటులో ఎన్యుమరేటర్ గా చేరి కొంత ఆర్థికంగా నిలదొక్కుకొని లా కోర్సు చేయడానికి హైదరాబాద్ వెళ్లాడు. ఇతను ఎనిమిదవ తరగతిలో వుండగానే ఆర్య సమాజంతో సంబంధాలుండేవి. ఆర్య సమాజానికి చెందిన పండిత రుద్రదేవ్, పండిత నరేంద్రదేవ్ లు ఈయనకి గురువులు. వారితో కలసి అప్పట్లో మత మార్పిడులను అడ్డుకునేవారు. రాత్రి పూట హరిజన బస్తీలలో బడులు నడిపి వారి పిల్లలకు విద్య గరిపే వారు. నారాయణ రావు హైదరాబాదుకు వచ్చింతర్వాత కొంత మంది యువకులను చేరదీసి “యువ క్రాంతి దళ్” ఏర్పాటు చేశారు. దానికి కొండా లక్ష్మణ్ బాపూజీ సలహాదారుగా వుండి కొంత ఆర్థిక సహాయం కూడా చేసేవారు. ఆ విధంగా ఆర్య సమాజ కార్యక్రమాలలో పాల్గొంటూ న్యాయవాద విద్యను కొనసాగించాడు. 1946 లో ఒకసారి దారుస్సలాం మైదానంలో మహమ్మద్ అలీ జిన్నా ప్రసంగాన్ని విన్నాడు. రెచ్చగొట్టే అతని మాటలు జీర్ణించుకోలేక పోయాడు. ఏదైనా సాహసం చేయాలని అపుడే నారాయణరావు మిత్ర బృందం నిర్ణయించుకున్నది . . కాని ఏది? అనే స్పష్టత లేదు. “లా” కోర్సులో భాగంగా ప్రతి రోజు హైకోర్టులో జరిగే వకాలత్ కోర్సులకు వెళ్లేవాడు. ఒకనాడు వకాలత్ కోర్సుకు వెళుతుండగా నారాయణ రావు మిత్రుడు వకాలత్ క్లాసులు ఎలా వుంటాయో చూడాలని వెంట వచ్చాడు. ఆలా వారు వెళుతుండగా నయాపూల్ వంతెన వద్ద పోలీసులు వాహనాల రాకపోకలను ఆపేశారు. ప్రతి రోజు నిజాము నవాబు దారుల్ షిఫాలోని తన తల్లి సమాధిని దర్శించుకోడానికి వెళ్లివస్తుంటాడు. ఆ సమయాలలో పోలీసులు వాహనాల రాకపోకలను ఆపేస్తారు. నిలబడి వున్న నారాయణ రావు మిత్రబృందం కారులో వెళుతున్న నిజామును చూశారు. అప్పుడు మిత్రబృందంలోని ఒకడు అనాలోచితంగా, హఠాత్తుగా తన మిత్రులతో నిజామును చంపేస్తె అని అన్నాడు. ఆతరువాత ఆసంగతి గురించి ఎవరు మాట్లాడు కోలేదు. కొన్ని రోజుల తర్వాత మిత్రుడు బాలకిషన్ ఆ రోజు అనుకున్నట్లు నిజామును చంపాలని నిర్ణయించుకున్నట్లు నారాయణ రావుకు చెప్పాడు. అందరు సరేననుకొని ప్రణాళికను రూపొందించుకున్నారు. వీరందరూ సుభాష్ చంద్ర బోస్ ఉపన్యాసాలను శ్రద్ధగా చదివేవారు. అందులో అతని నినాదం మీరు మీ రక్తాన్నివ్వండి..నేను మీకు స్వాతంత్రం ఇస్తాను..అన్న మాటలు వీరందరినీ ఉర్రూతలూగించింది. దాంతో మిత్రులందరు, బాంబులేసి నైజామును చంపాలని, ప్రాణ త్యాగానికైనా సిద్ధపడాలని నిర్ణయించుకున్నారు.నారాయణ రావు, పండిత విశ్వనాథ్ బొంబాయి వెళ్లి బాంబులు కొనాలని బయలు దేరారు. మార్గమధ్యంలో షోలా పూర్ వద్ద లక్ష్మణ రావు బాపూజీ వీరికి కనబడ్డాడు. అప్పటికే లక్ష్మణ రావు ప్రముఖ క్రిమిల్ లాయరు. బాంబు లెందుకని లక్ష్మణ రావు అడుగగా రజాకార్లను చంపడానికని అబద్ధం చెప్పారు. దాంతో అతను నిజామునె ఎందుకు చంప కూడదు? అని సూటిగా అన్నాడు. దాంతో వీరు అసలు సంగతి చెప్పేసారు. దాంతో లక్ష్మణ రావు వీరికి ఆరు వందల రూపాయలిచ్చి జాగ్రత్తలు చెప్పి పంపాడు. బొంబాయిలో రెండు బాంబులు కొని తిరుగు ప్రయాణంలో లక్ష్మణ రావును షోలాపూర్లో కలిసి రెండు రివ్వార్లను అడిగి తీసుకున్నారు. బాంబులు విఫలమైతె రివాల్వర్ తో పని కానిచ్చాలని వీరి పథకం. చివరకు మూడు విషం సీసాలను కూడా అడిగి తీసుకున్నారు. మొదటి రెండు పథకాలు విపలమైతే మూడో మార్గంగా విషం తీసుకుని చావాలని వీరి పథకం.హైదరాబాద్ వచ్చి వివరంగా ఒక ప్రతిజ్ఞా పత్రాన్ని తయారు చేశారు. వీరు నిజాంను ఎందుకు చంపాలను కున్నది? దాని సారాంశం ఒక పత్రంలో రాసి, ఆరాసిన నకలును నారాయణ స్వామి వద్ద వుంచారు. పథకం అమలు చేసిన రోజు నారాయణ స్వామి బెజవాడ వెళ్లి ఆనకలు పత్రాన్ని, ముగ్గురు మిత్రులు కలిసి తీసుకున్న పోటోను, పత్రికల వారికి, రేడియో వారికి అంద జేయాలని ముందె నిర్ణయించు కున్నారు. ప్రతిజ్ఞా పత్రంపై ముగ్గురు మిత్రులు..అనగా నారాయణ రావు పవార్ జగదీష్, గండయ్య తమ రక్తంతో సంతకం చేశారు. డిసెంబరు నెల నాల్గవ తారీఖు 1947 సాయంకాలం నాలుగు గంటల సమయం.. కింగ్ కోటి రోడ్డు, నిజాం నివాసముందు. రోడ్డు పై ముగ్గురు మిత్రులు దూర దూరంగా అక్కడక్కడా నిలబడాలి, మొదటి వ్యక్తి విఫలమైతే రెండో వాడు పని కానిచ్చాలి, అక్కడా తప్పితే మూడో వాడు పథకాన్ని అమలు కానివ్వాలి. ఇది వారి పథకం. కింగ్ కోఠి రోడ్డులో ప్రతి చౌరస్తా వద్ద ఒక పోలీసు మరొక జవాను ఉన్నారు. కానిస్టేబుల్ ట్రాపిక్ ను నియంత్రిస్తే జవాను ఆచుట్టు పక్కల తిరుగుతున్న జనాలపై నిఘా పెడుతున్నాడు. నారాయణ రావు గల్లీలోంచి రోడ్డు పైకి వచ్చి తన సైకిల్ను గోడకు ఆనించాడు. ఇది జవాను గమనించాడు. అప్పటికే నిజాము కారు రెండో కానిస్టేబులు వద్దకు వచ్చింది. ఇంతలో నారాయణరావు సంచిలో నుండి బాంబును బయటి తీసి దాని ‘పిన్’ లాగి నిజాం వస్తున్న కారు పైకి విసిరాడు. అది పెద్ద శబ్దంతో పేలి పోయింది. అది పడ్డ ప్రదేశంలో పెద్ద గొయ్యి ఏర్పడింది. ముగ్గురు సాధారణ పౌరులు తీవ్ర గాయ పడగా ఒక చిన్న పిల్ల అక్కిడికక్కడే మరణించింది. కారు మాత్రం తప్పించు కుంది. నారాయణ రావు జేబులో చేయి పెట్టి రివాల్వర్ తీసే లోపె జవాను వచ్చి అతని చెయ్యి పట్టుకున్నాడు. అతను విషం మింగే అవకాశం కూడా లేదు. బాంబు శబ్దం విన్న మిగతా ఇద్దరు పథకం బాంబు పెలిన ప్రాంతంలో ఒక డాక్టర్ ఇల్లు ఉంది. నిజాం కారు డ్రవర్ తెలివిగా కారును ఆ ఇంటి లోనికి పోనిచ్చాడు. నారాయణ రావు బాంబు వేస్తున్నప్పుడు మొదట చూసిన వ్యక్తి ఆ డాక్టర్ ఇంటి వాచ్ మాన్. అతను అరబ్బువాడు. వాడు నారాయణ రావును తన మొలలో వున్న బాకు తీసి చంప బోయాడు. అక్కడున్న ఇనస్పెక్టర్ చేయి అడ్డం పెట్టి ఇప్పడే చంపొద్దు...రహస్యాలు రాబట్టాలి అని వారించాడు. అతని చేతికి గాయం అయింది. కోర్టు విచారణలో కూడా ఈ అరబ్బు కాపలాదారుడే మొదటి సాక్షి. పోలీసు స్టేషనులో విచారణ సమయంలో నారాయణ రావుని నీవు హిందువువా మిస్లిం వా, నీ పేరేమిటని అడగ్గా హిందు, ముస్లిం తేడా తెలియకుండా వుండ డానికి తన పేరు బాబు అని అన్నాడు. కాని పోలీసులు నారాయణ రావు బట్టలన్నీ వూడ దీసి అతను హిందువని నిర్ధారించారు. ఇంతలో నైజామ్ ప్రధాని మీర్ లాయక్ అలి అక్కడికి వచ్చి నారాయణ రావునుద్దేసించి నిన్ను ఎవరు పంపారు, రాజ కుటుంబీకులా లేక సర్దార్ పటేలా అని ప్రశ్నించాడు. దానికి నారాయణ రావు తనే స్వయంగా ఈ పనికి పూనుకున్నానని చెప్పాడు. అలా రెండు రోజులు పలు రకాలుగా చిత్ర హింసలు పెట్టారు పోలీసులు. ఆ మరు దినం ఎదురు సెల్ గదిలో గండయ్య ఉన్నాడు. అతను అద్దెకు తీసుకున్న సైకిల్ పైన వున్న పేరును బట్టి దాని ఆధారంతో పోలీసులు గండయ్యను అరెస్ట్ చేశారని ఆ తర్వాతి తెలిసింది. పోలీసులు వరంగల్లు వెళ్లి నారాయణ రావు ఇంటిని శోధించారు. నారాయణ రావు తండ్రి తన కొడుకు అంత సాహసికుడు కాదన్నాడు. నిజ నిర్ధారణకు, అతడిని హైదరాబాదు తీసుకొచ్చి ఖైదీని చూపగా అతడు తన కొడుకే నని ఒప్పుకున్నాడు. ఆ తండ్రి తన కొడుకు ఇంత పనిచేశాడని కోప్పడలేదు, కొట్టలేదు, అసహ్యించు కోలేదు. కొడుక్కి అంతా మంచి జరుగు తుందని, దేవుడు రక్షిస్తాడని, ధైర్యం చెప్పాడు కొడుక్కు. నారాయణ రావు తన కేసును వాదించ డానికి ఏ వకీలును నియమించు కోలేదు. తన కేసును తనే వాదించు కున్నాడు. విచారణ సమయంలో నారాయణ రావు తండ్రి వచ్చి నప్పుడు మిఠాయి తెచ్చి ఇచ్చే వాడు. ధైర్యం చెప్పేవాడు. నారాయణ రావు విచారణ సందర్భంలో తను తయారు చేసుకున్న ప్రతిజ్ఞా పాటాన్ని మళ్లీ, మళ్ళీ చెప్పేవాడు. నారాయణ రావు తండ్రి తనయుడి విడుదల కొరకు, పండరి నాథుడు విఠల్ దేవునికి మొక్కుకొని జుట్టు, గడ్డం, మీసాలు పెంచి సాధువులా జీవించాడు. చివరకు అత్యున్నత న్యాయస్థానం నారాయణ రావు పవార్ కు ఉరి శిక్ష విధించింది. అపుడు నారాయణ రావు పవార్ గర్వంగా “సర్ కటా సక్తే హై లెకిన్ ఝుకా సక్తే నహీ” అనిపండిత రాం ప్రసాద్ బిస్మిల్ల కవిత చరణాలను బిగ్గరగా పాడుకున్నాడు.1948 సంవత్సరం, సెప్టెంబరు 17 న నిజాము నవాబు వల్లబాయి పటేల్ ముందు లొంగిపోగా, హైదరాబాద్ స్టేట్ స్వతంత్ర భారత్ లో విలీనం అయి పోయింది. హైదరాబాద్ సంస్థానం విముక్తి తర్వాత మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ జె.ఎన్.చౌదరి వారి ఉరిశిక్షను యావజ్జీవ కారాగార శిక్షగా మార్చాడు. కాని వివిధ సంస్థల ఆందోళనతో 1949 ఆగస్టు 10న జనరల్ చౌదరి వీరిని విడుదల చేశారు. నారాయణరావు పవార్ 85 యేళ్ళ వయసులో హైదరాబాద్‌లోని కేర్ ఆస్పత్రిలో, 2010, డిసెంబర్ 8 న కన్నుమూసాడు.



**జయశంకర్ భూపాలపల్లి, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 07:** ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కుకు చాలా ప్రాధాన్యత సంతరించుకుం దని,ఎలాంటి పొరపాటు కు ఆస్కారం లేకుండా పరిపూర్ణమైన ఓటరు జాబితా తయారు చేయాలని ఓటరు జాబితా పరిశీలకురాలు అయేషా మస్రత్ ఖాన్ తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో ఓటరు జాబితా రూపకల్పన, ఫారం 6, 7 మరియు 8 పరిష్కారం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మతో కలిసి రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, పర్యవేక్షకులు, బూత్ స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలో 8 మండలాలలో 317 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, వాటి పరిధిలో 1,36,778 మంది పురుషులు, 1,40,649 మందిమహిళలు, 8 మంది థర్డ్ జెండర్స్ మొత్తం 2,77,435 మంది ఓటర్లున్నట్లు తెలిపారు. వీరిలో 18-19 సంవత్సరాల వయస్సు కలిగిన 4,317 మంది నూతన ఓటర్లుగా నమోదయారని తెలిపారు. ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంలో భాగంగా 1.1.2025 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలన్నారు. నూతన ఓటరు నమోదు, మార్పులు చేర్పులు, మరణించిన వ్యక్తుల పేర్లు తొలగింపు పక్రియలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ముక్యంగా మరణించిన వ్యక్తుల తొలగింపులో మరణ ధ్రువీకరణ పత్రం చాలా ముఖ్యమని నోటీస్ జారి చేయాలని సూచించారు. నూతన ఓటర్లు నమోదు పట్ల ఆమె అభినందించారు. ప్రతి ఫైల్ జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ గత నెల 9, 10 మరియు 23, 24 తేదీల్లో అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహించి ఓటరు జాబితా అందుబాటులో ఉంచడంతో పాటు నూతన ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు దరఖాస్తులు స్వీకరించామని, వచ్చిన అభ్యంతరాల దరఖాస్తులు ఈ నెల 24వ తేదీ వరకు పరిష్కరిస్తామని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో ఫారం 6, 7 మరియు 8 కలిపి మొత్తం 849 దరఖాస్తులు ఉన్నాయని వీటన్నిటిని ఈనెల 24వ తేదీ వరకు పరిష్కరిస్తామని ఆయన తెలిపారు . అనంతరం బూతుస్థాయి అధికారుల రిజిస్టర్లు, బూతు స్థాయి అధికారుల మొబైల్ యాప్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ మంగీలాల్, ఎన్నికల సెక్షన్ డిటీలు అబ్బాస్, ఇమామ్, అన్ని మండలాల తహసిల్దారులు, పర్యవేక్షకులు, బూత్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నగరాభివృద్ధికి ప్రణాళికాబద్ధ చర్యలు..

**- మామిళ్ళగూడెం రైల్వే అండర్ బ్రిడ్జి ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**ఖమ్మం,యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 07: ఖమ్మం** నగరాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కార్యాచరణ చేపడుతున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, నగర మేయర్ పునుకొల్లు నీరజ లతో కలిసి రూ. 190 లక్షల మునిసిపల్ నిధులతో ఆధునికీకరించిన సారధినగర్- మామిళ్ళగూడెం రైల్వే అండర్ బ్రిడ్జి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేద ప్రజలకు ఉపయోగపడాలని, తాను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడే, రైల్వే అధికారులను కలిసి రైల్వే అండర్ బ్రిడ్జి మంజూరు చేసుకున్నట్లు తెలిపారు. తర్వాతి ప్రభుత్వం లో ఉండగా, నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేసుకున్నట్లు తెలిపారు. తిరిగి గత సంవత్సరం పనులు చేపట్టి, సంవత్సర కాలంలోనే పట్టుబట్టి, సమస్యలు పరిష్కరించి, పనులు పూర్తి చేసుకొని ఉపయోగంలోకి తెచ్చుకున్నామన్నారు. నగర ప్రజలే కాక, జిల్లా ప్రజలకు వెలుగుమట్ల పార్క్ ఒక మంచి సందర్శన స్థలంగా తీర్చిదిద్దడానికి చర్యలు చేపట్టామని అన్నారు. నగరానికి దగ్గర్లో 500 ఎకరాల స్థలం దొరకడం జిల్లా ప్రజల అదృష్టమని తెలిపారు. ఖమ్మం ఖిల్లా ను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధికి రోప్ వే మంజూరు చేసుకున్నట్లు, ప్రతిరోజు ఖిల్లా నుండి పట్టణ ప్రాంతాన్ని సందర్శించే విధంగా కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు.ప్రజలు ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలంటే పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని మంత్రి అన్నారు. కుటుంబ సభ్యులు ఏ జబ్బులకు గురికాకుండా ఉండాలంటే పరిశుభ్రంగా ఉంచాలని, దీనిపై మునిసిపల్ అధికారులు, సిబ్బంది ఇంకా శ్రద్ధ పెట్టాలని అన్నారు. ఖమ్మం పట్టణం ఇతర పట్టణాలకు ఆదర్శంగా నిలవాలని మంత్రి తెలిపారు.పట్టణీకరణ బాగా జరుగుతుందని, గ్రామీణ ప్రజలు బ్రతుకుదేరువు కోసం, వైద్యం, సౌకర్యాల కోసం పట్టణాలకు వస్తున్నారని, ప్రతి సంవత్సరం పట్టణ జనాభా పెరుగుతుందని మంత్రి తెలిపారు. మునిసిపల్ కార్పొరేషన్ బాధ్యతగా, భవిష్యత్ తరాలకు వీలుగా మాస్టర్ ప్లాన్ చేపట్టాలని, క్రమపద్ధతిలో పట్టణాల అభివృద్ధి చేపట్టాలని, లేకపోతే ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు. మురికికూపంగా ఉన్న ఖమ్మం ఇప్పుడిప్పుడే తేరుకుంటుందని, అభివృద్ధికి నిధులు, ప్రజల సహకారం కావాలని మంత్రి అన్నారు. నష్ట పోయే ప్రజలకు అధికారులు పూర్తి స్థాయిలో సహకరించాలని మంత్రి తెలిపారు. ఇటీవలి వరదల్లో సర్వం కోల్పోయి, నరకయాతన అనుభవించి, కట్టుబట్టలతో ప్రజలు వచ్చినప్పుడు చాలా బాధ కలిగినట్లు మంత్రి అన్నారు. మనం చేసిన కర్మలతోనే ఈ పరిస్థితి వచ్చినట్లు, నాలాలు, అలుగులు పూడ్చామని, అన్నిటిపై కట్టడాలు కట్టి, నీరు పోకుండా చేస్తే, నీరు మన ఇండ్లలోకి వచ్చిందని అన్నారు. రోడ్ల విస్తరణ, కాల్వలు త్రవ్విన భవిష్యత్ కోసం చేపడతామని, ప్రజల సౌకర్యాలు, సంతోషానికి కృషి చేస్తామని మంత్రి అన్నారు. పోలీసులు లా అండ్ ఆర్డర్ నిర్భీతిగా, నిక్కచ్చిగా చేపట్టాలని, డ్రగ్స్, గంజాయిపై పకడ్బందీ నియంత్రణ చేయాలని మంత్రి అన్నారు. ఉన్నతాధికారులు వారానికి ఒకసారి సమావేశమై, జిల్లాలో సమస్యలు, చేపట్టాల్సిన పనుల గురించి చర్చించుకుని, అభివృద్ధి, సంక్షేమం కొరకు ఏం చేయాలో ప్రణాళిక చేసి, కార్యాచరణ చేయాలని, జిల్లా సస్యశ్యామలంగా, అన్ని వర్గాల వారు అన్నదమ్ముల్లా కలిసి వుండేలా తోడ్పాటు అందించాలని మంత్రి అన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, 50 శాతానికి ఎక్కువ జనాభా పట్టణాల్లో నివసిస్తుందని అన్నారు. జిల్లాలో సర్వే పూర్తి చేసుకున్నట్లు, జనాభా 27 లక్షలు ఉండగా, కార్పొరేషన్ జనాభా సుమారు ఆరున్నర నుండి ఏడు లక్షల వరకు ఉంటుందని అన్నారు.

# దేశానికే తెలంగాణ పోలీస్ వ్యవస్థ ఒక రోల్ మోడల్

**-శాంతి భద్రతల కాపాడటంలో జిల్లా పోలీసు ముందంజలో ఉంది**

**-ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్**





**సిరిసిల్ల, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 7:** ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు -2024 సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా పోలీస్ డే.. ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన పోలీస్ విభాగాల స్టాల్స్,జాగిలాల ప్రదర్శన. శనివారం పోలీస్ డే కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్,మానకొండూర్ శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం,పోలీస్ అధికారులు,విద్యార్థిని విద్యార్థులు.ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో నేరాలు అరికట్టడంలో తెలంగాణ పోలీస్ దేశానికే రోల్ మోడల్ గా నిలుస్తుందన్నారు.ఏ ఉద్యోగంలోనైనా సెలవులు ఉంటాయి కానీ పోలీసులు వారికి సెలవు లేకుండా నిరంతరం కష్టపడతారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో ప్రజల అభ్యున్నతికి,ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని,ఎక్కడైతే శాంతి భద్రతలు అదుపులో ఉంటాయో అక్కడే ప్రజా సంక్షేమం,అభివృద్ధి జరుగుతుందన్నారు. జిల్లాలో శాంతి భద్రతలు కాపాడటంలో ఎస్పీ గారి ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ యంత్రాంగం ముందుందన్నారు.నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులు కాబట్టి వారికి సమాజం పై,పోలీస్ శాఖ పై అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ వినియోగిస్తున్న ఆయుధాలు వాటి పని తీరు, నెరలు చేధించడం, డిజాస్టర్ రెస్పాన్స్ టీమ్,ఆకతాయిల భారతం పట్టె షీ టీం, అల్లర్లు జరిగినప్పుడు చదరగొట్టే వాహనాలు పై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అనంతరం కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా పోలీస్ శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలపై, పోలీస్ శాఖ పనితీరు, వివిధ అంశాలపై విద్యార్థులకు విషయ పరిజ్ఞానం పెంపొందించడం కోసం స్టాల్స్ ను ఏర్పాటు చేయడం పట్ల ఎస్పీ ని అభినందించారు. మేడిపల్లి సత్యం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా ఎస్పీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోలీస్ విభాగాల స్టాల్స్ ను సందర్శించడం జరిగిందని, పోలీస్ శాఖ ఉపయోగిస్తూన శాంకేతిక పరిజ్ఞానం గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించడం అభినందనీయమని అన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు -2024 సందర్భంగా పోలీస్ డే నిర్వహించడం జరిగిందని,అందులో భాగంగా హాజరైన విద్యార్థిని విద్యార్థులకు ఆయుధాలు పని తీరు, డిజాస్టర్ రెస్పాన్స్ టీం,బీడీ టీమ్, పోలీస్ స్టేషన్ పని తీరు, ట్రాఫిక్ నియంత్రణ, షీ టీం పని తీరు, పోలీస్ శాఖలో వినియోగిస్తున్న కమ్యూనికేషన్,ఫ్రింగర్ ప్రింట్ ,ఐటీ సెల్, సైబర్, గంజాయి నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు, అల్లర్లు జరిగిన సందర్భంల్లో వినియెగించే వాహనాల కు సంబంధించిన వివిధ స్టాల్స్ ఏర్పాటు చేసి అవగహన కల్పించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సి.ఐ కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఆర్.ఐ లు మధుకర్, రమేష్,లు,ఎస్.ఐ లు,ప్రజాప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**జయశంకర్ భూపాలపల్లి, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 07:** పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం ఐడిఓసి సమావేశపు హాలులో ఇందిరమ్మ మొబైల్ యాప్ వినియోగం, సర్వే విధానంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని ఎలాంటి. పొరపాటు కు తావు లేకుండా లబ్ధిదారుల వివరాలు నిష్పక్షపాతంగా నమోదు చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాల్టీలో క్షేత్రస్థాయిలో చేపట్టే సర్వే ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం ప్రభుత్వం రూపొందించిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే మొబైల్ యాప్ ద్వారా సర్వే నిర్వహించాల్సిన విధానంపై మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, ఎంపీవోలు, కార్యదర్శులు సమగ్ర అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మొబైల్ యాప్ ను వినియోగిస్తూ క్షేత్రస్థాయిలో సర్వే చేయాల్సిన తీరును ఒక్కో అంశం వారీగా కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు అవగాహన కల్పిస్తూ, వారి సందేహాలను నివృత్తి చేశారు. ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న వారి ఇళ్లకు వెళ్లి ఏయే అంశాలను పరిశీలించాలి, మొబైల్ యాప్ లో వివరాలను ఏవిధంగా పొందుపర్చాలి అనే అంశాలను పీ.పీ.టీ ద్వారా ప్రయోగాత్మకంగా వివరించారు. సర్వే సందర్భంగా దరఖాస్తుదారుల వివరాలను పక్కాగా సేకరిస్తూ, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా యాప్ లో వివరాలను అప్లోడ్ చేయాలని సూచించారు. ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా, ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరపాలని అన్నారు. ఎక్కడైనా అవకతవకలకు పాల్పడితే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, ఎలాంటి వివాదాలు, అవకతవకలకు తావులేకుండా సర్వే ప్రక్రియను నిజాయితీగా, నిబద్ధతతో ఈ నెల 20వ తేదీ వరకు పూర్తి చేయాలని సూచించారు. ఈ అవగాహన సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిపిఓ నారాయణరావు, ఆర్డిఓ మంగిలాల్ మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడీవోలు, ఎంపీవోలు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.




కాదు కేసీఆర్ చరిత్ర. హిమాలయాల్లో మంచు నిత్యం కరుగుతూనే ఉంటుంది. అంతమాత్రాన హిమాలయ పర్వతం మాయమవుతుందా? అట్లాగే కేసీఆర్ ఆనవాళ్లు కూడా చెరిగిపోవు. చెరిపేస్తామంటూ కొందరు చెలరేగిపోతున్నారంటే అది వారి మూర్ఖత్వమే. కేసీఆర్ అనేక పుస్తకాలు చదవడమే కాదు, ఆయనే స్వయంగా తెలంగాణ రాష్ట్రానికి ఓ పుస్తకం అయ్యారు. ఆయనపై వందలాది మంది కవులు, రచయితలు వేలకొద్దీ పుస్తకాలు రాశారు. ఆయన చేసిన మంచి పనుల మీదా పుస్తకాలు అచ్చయ్యాయి. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో ఆయన విజన్‌ను ఎవరూ అందుకోలేరు. 'సన్ ఆఫ్ ది సాయిల్' అని గోసుల శ్రీనివాస్, 'తెలంగాణ వనమాలి' అని జూలూరు గౌరీశంకర్ వంటి రచయితలు రాసిన పుస్తకాలు తెలంగాణకు కేసీఆర్ సాధించిపెట్టిన కీర్తికి అంకితమిచ్చిన అతి చిన్న బహుమానాలు మాత్రమే. అంతేకాదు, తెలంగాణ బాగు కోసం కేసీఆర్ చేసిన కృషికి, సుపరిపాలనకు జ్వాలా నరసింహారావు అక్షర రూపమిచ్చారు. 'కేసీఆర్ ప్రగతి ప్రాంగణం' అని బొట్ల మహర్షి అద్భుతంగా వర్ణించారు. ఇక నెర్రెలిచ్చిన బీడులకు గోదావరి పరవళ్లు పెట్టిన తీరును శ్రీధర్‌రావు దేశ్‌పాండే 'కాళేశ్వరం ప్రాజెక్టు-తెలంగాణ ప్రగతి రథం' అంటూ ప్రపంచానికి చూపించారు. 'నాయకుడు.. ఒక సామాన్యుడి విజయ ప్రస్థానం' అంటూ మీడియా ఫ్యాక్టరీ ఆయనలోని నాయకత్వ లక్షణాలను, తెలంగాణ కోసం పోరాడిన విధానాన్ని అద్భుతంగా కండ్లకు కట్టింది. ఇవే కాదు, 'కేసీఆర్.. ది ఆర్ట్ ఆఫ్ పాలిటిక్స్' అంటూ చిమ్మని మనోహర్ ఒక అద్భుతాన్ని ఆవిష్కరించారు. వ్యక్తిగా, ఉద్యమకారుడిగా, వ్యూహకర్తగా, పాలనాదక్షుడిగా.. ఇలా కేసీఆర్‌లోని అన్ని కోణాలను కండ్లకు కట్టారు. కేసీఆర్‌పై పద్మశ్రీ శ్రీభాష్యం విజయసారథి సంస్కృతంలో పుస్తకం రాయడం విశేషం. కేసీఆర్ పేరిట ఇలా ఎన్నో, ఎన్నెన్నో పుస్తకాలు వచ్చాయి. కానీ, కేసీఆర్ పేరుందనే ఒకే ఒక్క కారణంతో బడి పిల్లలకు ఇవ్వాల్సిన లక్షల పుస్తకాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చింపివేయడం ఆయన కురచ బుద్ధికి నిదర్శనం. ఆ ఒక్క పుస్తకంలో కొన్ని పేజీలు చింపినంత మాత్రాన కేసీఆర్ పేరు కనిపించకుండా పోతుందా? ఆ బడి పిల్లల మనసుల్లో, వారి అమ్మానాన్నల హృదయాల్లో కేసీఆర్ వేసిన ముద్ర చెరిగిపోతుందా? బాగైన బడుల్లో.. దేశానికే గుర్తింపు తెచ్చిపెట్టిన గురుకులాల్లో కేసీఆర్ కనిపించకుండా ఉంటారా? పుస్తకాలు అందరూ చదువుతారు. కానీ, పుస్తకాలు కొందరే రాస్తారు. కానీ, పుస్తకమయ్యే వారు చాలా అరుదుగా ఉంటారు. వారు లెక్కలేనన్ని పుస్తకాలకు రచనా వస్తువు అవుతారు. లక్షలాది మెదళ్లకు పదును పెడతారు. భావితరాలకు బాట వేసినవారవుతారు. చరిత్రకారులుగా.. చరిత్ర సృష్టించినవారిగా చరిత్రలో నిలిచిపోతారు. అలాంటి అరుదైన, అద్భుతమైన మనీషి కేసీఆర్. కేసీఆర్ తన ప్రాణాలను పణంగా పెట్టి దీక్ష చేసినా.. సాన పట్టి తన మాటలను తూటాల్లా పేల్చినా.. అదంతా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం, తెలంగాణ బాగు కోసమే. ఆయన ఎన్నడూ తుపాకీ పట్టలేదు. కానీ, తూటాల్లాంటి తన మాటలతో, మిస్సైల్‌ను మించిన శక్తివంతమైన తన మేధస్సుతో ఢిల్లీని గడగడలాడించారు. ఢిల్లీ గద్దెపై ఉన్నవారికి ముచ్చెమటలు పట్టించారు. కేసీఆర్ అంటే అందరిలాంటి రాజకీయ నాయకుడు కాదు. ఉద్యమం వేరు.. రాజకీయం వేరు అన్న స్పష్టతతో పనిచేసిన పరిపక్వత కలిగిన అధినాయకుడు. ఉద్యమంలో ఆగ్రహాన్ని చూపించారు. స్వరాష్ట్రం ఏర్పాటయ్యాక అంతకుమించిన ప్రణాళికతో, ఆలోచనతో అభివృద్ధిలో తెలంగాణను పరుగులు పెట్టించారు. అసలు సమస్య ఎక్కడ ఉంది? దానికి పరిష్కారం ఏమిటనేది ఆలోచించారు. అందుకే, అనతికాలంలోనే కరెంటు కష్టాలు తీర్చారు. నీళ్ల గోస లేకుండా చేశారు. అందుకే, తెలంగాణ పచ్చబడింది. ఏటికేడు వరి దిగుబడిలో కొత్త రికార్డులు సృష్టిస్తున్నది. కాంగ్రెస్ సర్కార్ వలె అధికారంలోకి వచ్చీరాగానే పక్క పార్టీల నేతలపై కేసీఆర్ దాడులు చేయించలేదు. అక్రమ కేసులు బనాయించలేదు. ఏకంగా తన ప్రభుత్వాన్నే కూల్చేందుకు ఆంధ్రా తొత్తులతో కలిసి కొందరు కుట్రలు చేసినా చట్ట ప్రకారమే నడుచుకున్నారు తప్ప.. ఎక్కడా కక్షసాధింపులకు పాల్పడలేదు. చిల్లర మాటలు మాట్లాడలేదు. ఎందుకంటే, ఆయన ఆలోచనంతా తెలంగాణ గురించే. కేసీఆర్ వ్యక్తిత్వం, ఆలోచన, తపన ఏమిటనేది వాళ్లు, వీళ్లు కాదు.. స్వయంగా మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ తన పుస్తకంలో ప్రస్తావించారు. కేసీఆర్‌కు, ఇతర నాయకులకు తేడా ఏమిటో స్పష్టంగా ఆ పుస్తకంలో రాశారు. గతంలో యూపీఏ కూటమిలో టీఆర్ఎస్ పార్టీ చేరిన విషయం తెలిసిందే. అదే సమయంలో జేఎంఎం కూడా యూపీఏలో ఉన్నది. శిబూసోరెన్‌కు కేంద్ర మంత్రివర్గంలో స్థానం కల్పించారు. కానీ, తన పార్టీకి మరో మంత్రి పదవి ఇవ్వాలని ఆయన పట్టుబట్టారు. అదే సమయంలో ఏ శాఖ కావాలని కేసీఆర్‌ను ప్రణ బ్ అడిగారట. అప్పుడు ఆయన.. 'ప్రణబ్ జీ..! నా లక్ష్యం ఏమిటో మీకు తెలుసు. నాకు ప్రత్యేక తెలంగాణ కావాలి. ఏ శాఖను కేటాయించారనేది నాకు ముఖ్యం కాదు. మీరేది కేటాయించినా సమ్మతమే. కానీ, దయచేసి తెలంగాణ మాత్రం ఇవ్వండని కేసీఆర్ కోరారు' అని ప్రణబ్ తన పుస్తకం '%ప్త్రవ జశీఖ్రీత్ఱశీఅ¯ఖ్రతీం%: 1996-2012'లో ప్రస్తావించారు. ఇది కేసీఆర్ గొప్పతనానికి ఓ ప్రత్యక్ష ఉదాహరణ. ఉద్యమ జెండా ఎత్తిన నాటినుంచి నేటిదాకా.. ప్రతీ క్షణం, ప్రతీ రోజు తెలంగాణ బాగు కోసం, తెలంగాణ భవిత కోసం ఆలోచించిన మహోన్నత వ్యక్తి కేసీఆర్. అందుకే రాష్ట్ర సాధన ఉద్యమాన్ని దేశ స్వాతంత్ర్య పోరాటం లాగా కార్యదీక్షతో చేశారు. రాష్ట్ర సాధన దీక్షబూని ఆమరణ దీక్షకు దిగారు. రాదనుకున్న రాష్ట్రాన్ని సాధించి చూపెట్టారు. జరగదనుకున్న అభివృద్ధిని చేసి చూపించారు. మొత్తంగా తెలంగాణను ప్రపంచానికి సరికొత్తగా పరిచయం చేశారు. భారత స్వాతంత్ర్యోద్యమం అనగానే గాంధీ, నెహ్రూ, అంబేద్కర్, పటేల్, చంద్రశేఖర్ ఆజాద్, భగత్‌సింగ్ లాంటి మహనీయులు గుర్తుకువస్తారు. అలాగే తెలంగాణ అనగానే గుర్తొచ్చేవారిలో కేసీఆర్ ముందుంటారు. దీన్ని ఎవరూ మార్చలేరు.

## వెలమలను కించపరిచిన వీర్లపల్లి శంకర్ వెంటనే క్షమాపణ చెప్పాలి

**జమ్మికుంట పోలీస్ స్టేషన్లో స్థానిక తహసిల్దార్ కు ఫిర్యాదు...**




**జమ్మికుంట యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 07:** షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, వెలమ కులాన్ని కించపరుస్తూ నాన రకాలుగా దూషించడంతో, కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వరరావు, నివాసంలో శనివారం రోజున ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెలమ సంఘం, తక్కళ్లపల్లి రాజేశ్వరరావు, పోల్నేని సత్యనారాయణ రావు, సంపత్ రావు,లు మాట్లాడుతూ ఎమ్మెల్యే శంకర్, చేసిన వ్యాఖ్యలకు జమ్మికుంట పోలీస్ స్టేషన్లో, తాసిల్దార్ కు ఎమ్మెల్యే శంకర్ పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశామని అన్నారు. ఈ సందర్భంగా వెలమ కులాన్ని దూషించిన షాద్నగర్ ఎమ్మెల్యే శంకర్, తక్షణమే క్షమాపణ చెప్పి, తన పదవికి రాజీనామా చేయాలని లేనియెడల వెలమ కులస్తుల నుండి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని జమ్మికుంట పట్టణ మండల వెలమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తక్కళ్లపల్లి రాజేశ్వరరావు. పోలినేని సత్యనారాయణ రావు, పుల్లూరి సంపత్ రావు. మనోహర్ రావు. గోపాల్ రావు. రవీందర్ రావు, లింగారావు. రాజు రావు. తిరుపతి రావు. శ్రీనివాసరావు. రాజేశ్వరరావు. తదితరులు పాల్గొన్నారు..

# నాడు వారు...నేడు వీరు..

# ప్రశ్నిస్తే ఎదురుదాడులు



**ఢిల్లీ,:** రాజకీయ పార్టీలు అన్నీ ఒకేలా వ్యవహరిస్తాయి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఓ మాట? అధికారం రాగానే మరో మాట. ఇది వాటి సహజ స్వభావం. పార్లమెంట్ సమావేశాలు అందుకు ఉదాహరణ. పార్లమెంట్ ని స్తంభింపజేయడం ప్రజాస్వామ్య రూపమేనని ఒకప్పుడు వాదించిన బిజెపి నేతలు ఇప్పుడు అదే పని చేస్తున్న ప్రతిపక్షంపై మండిపడుతున్నారు. ప్రతిపక్షాల నిరసన పార్లమెంట్ 'హైజాకింగ్' అట. ఈ మాట స్వయంగా ప్రధాని అన్నారు. అప్పుడు ప్రజాస్వామ్యబద్ధంగా జరిగిన నిరసన ఇప్పుడు పార్లమెంటును హైజాక్ చేయడం ఎలా అవుతుందో బీజేపీ నేతలే చెప్పాలి. తన సొంత రాజకీయ సందేశాలు ఇవ్వడానికి బిజెపి నాయకులు పార్లమెంటును వేదికగా ఉపయోగించు కుంటున్నారు. బొగ్గు గనుల కేటాయింపు కుంభకోణంపై ప్రతిపక్ష బిజెపి సభ్యులు పార్లమెంట్ సమావేశాలను స్తంభింపజేయడాన్ని 2012 సెప్టెంబరులో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ తప్పుపట్టారు. దీనిపై బిజెపి సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి సుష్మా స్వరాజ్ స్పందిస్తూ పార్లమెంట్ సమావేశాలను సాగనీయకపోవడం కూడా ప్రజాస్వామ్య రూపమేనని బదులిచ్చారు. యుపిఎ-2 ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు వచ్చాయని, అందుకే సభలో ఆందోళన చేస్తున్నా మని ఆమె తెలిపారు. ఇది జరిగి ఓ సంవత్సరం గడిచింది. పార్లమెంటరీ నిబంధనలను ఉల్లంఘిం చారంటూ 20 మంది బిజెపి, తెలుగుదేశం సభ్యులను హౌస్ బులెటిన్‌లో ప్రస్తావించినందుకు బిజెపి ఎగువ సభలో నిరసన తెలిపి, ఆ తర్వాత వాకౌట్ చేసింది. దీనిని సీనియర్ నేత అరుణ్ జైట్లీ సమర్థించుకున్నారు. ఆందోళన చేసిన అధికార పక్ష సభ్యులను వదిలేసి కేవలం ప్రతిపక్ష సభ్యులను మాత్రమే శిక్షించారని ఆయన మండిపడ్డారు. ఘటనలు జరిగి దశాబ్ద కాలం అయింది. ఇప్పుడు పార్లమెంట్ లో స్థానాలు మారాయి. అటు వారు ఇటు, ఇటు వారు అటు అయ్యారు. ప్రధా ని నరేంద్ర మోడీ ఆనాటి పార్టీ నేతల మాటలు మరచిపోయారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభం కావడానికి ముందు ఆయన మాట్లాడుతూ పార్లమెంటులో ప్రతిపక్షాల నిరసన 'హైజాకిం గ్'కు ఓ రూపమని వ్యాఖ్యానించారు. 'ప్రజలు తిరస్కరించిన కొందరు వ్యక్తులు తమ రాజకీయ ప్రయోజనాల కోసం విచ్ఛిన్నకర ఎత్తుగడల ద్వారా పార్లమెంటుపై నియంత్రణకు నిరంతరం ప్రయ త్నిస్తున్నారు' అని విమర్శించారు. అప్పటి నుండి ఆయన మద్దతుదారులు, ఇతర బిజెపి నేతలు ఆయన మాటలను తరచూ వ్లలె వేస్తూ పార్లమెంట్ కార్యకలాపాలను స్తంభింపజేయ డానికి ఏ రూపంలో ప్రయత్నించినప్పటికీ అది దేశాభివృద్ధిని అడ్డుకోవడానికి జరిపే కుట్రగానే భావించాలంటూ వితండవాదం మొదలు పెట్టారు. ఇక కార్పొరేట్ మీడియా కూడా ప్రధాని వ్యాఖ్యలను వెనకేసుకొచ్చింది. కొన్ని అంశాలపై చర్చ జరగాలన్న ప్రతిపక్ష సభ్యుల డిమాండ్ నుండి ప్రజల దృష్టిని మరలించేందుకు అది ప్రయత్నిస్తోంది కూడా. ప్రస్తుతం ప్రభుత్వ, ప్రతిపక్ష సభ్యుల మధ్య నెలకొన్న వివాదానికి అదానీ కేంద్ర బిందువయ్యారు. ఆయనపై మోసం, ముడుపు ల ఆరోపణలు మోపుతూ న్యూయార్క్ కోర్టులో ఛార్జిషీటు దాఖలైంది. కేంద్ర ప్రభుత్వానికి, అదానీ గ్రూపునకు మధ్య ఉన్న సంబంధాలపై కాంగ్రెస్‌తో పాటు అనేక ఇతర ప్రతిపక్ష పార్టీలు ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ఈ వ్యవహారంపై చట్టసభలో చర్చించాలని ఆ పార్టీలు కోరుతుంటే ప్రభుత్వం ససేమిరా అంటోంది. ఘర్షణలతో అట్టుడికిపోతున్న మణిపూర్‌పై కూడా చర్చించాల్సి ఉన్నదని ప్రతిపక్షాలు అడుగుతుంటే అందుకు కూడా ప్రభుత్వం అంగీకరించడం లేదు. దీంతో సభ నుండి వాకౌట్ చేయడమో లేదా సభను బహిష్కరించడమో తప్ప ప్రతిపక్షాలకు వేరే మార్గం లేకుండా పోతోంది. రూల్ 267 కింద ప్రతిపక్షాలు అసాధారణ రీతిలో నోటీసులు అందించారు. లిస్టింగ్ అయిన సభా కార్యక్రమాలను ఆపేసి, అత్యవసర అంశాలపై చర్చకు పట్టుపట్టడానికి ఈ రూల్‌ను ప్రతిపక్షాలు వాడుకుంటాయి. సభా కార్యకలాపాలు నిలిచిపోవడానికి ప్రతిపక్షాలే బాధ్యత వహించాలని కార్పొరేట్ మీడియా నిందిస్తోంది. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఎలాంటి కార్యకలాపాలు చేపట్టకుండానే ముగిసిపోతాయేమోనని అది ఆందోళన వ్యక్తం చేస్తోంది. రూల్ 267 కింద చర్చకు లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ నిరాకరించారు. మణిపూర్ హింస, వరదల బారినపడి నష్టపోయిన వాయనాడ్‌కు ప్రత్యేక సాయం, బంగ్లాదేశ్‌లో మైనారిటీ హిందువులపై జరుగుతున్న హింసపై కూడా చర్చ జరగాలని ప్రతిపక్షాలు కోరగా ప్రభుత్వం విముఖత చూపుతోంది. 2012లో మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు ప్రతిపక్ష బిజెపి డిమాండ్ మేరకు బొగ్గు గనుల కేటాయింపు కుంభకోణంపై చర్చించేందుకు అంగీకరించారు. నిర్భయ సామూహిక అత్యాచార ఘటనపై కూడా రోజుల తరబడి చర్చ సాగింది. ఈ చర్చల కారణంగానే లైంగిక దాడి విషయంలో కొత్త చట్టం వచ్చింది. అయితే ఇప్పుడు కాషాయ పార్టీ మాత్రం పార్లమెంటును తన రాజకీయ సందేశాల కోసం వాడుకుంటోంది. సభలో చర్చల సమయంలో హిందీని ప్రధాన భాషగా రుద్దేందుకు ఆ పార్టీ ప్రయత్నించింది. ఇరువురు సభాపతులు తటస్థ పరిశీలకుల మాదిరిగా కాకుండా బిజెపి ప్రతినిధులుగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వంపై విమర్శలు చేసే ప్రతిపక్ష నేతల మైక్రోఫోన్లను కట్ చేస్తున్నారు. గత దశాబ్ద కాలంగా సభా కార్యకలాపాలు ఏకపక్షంగానే సాగుతున్నాయి. ప్రతిపక్ష ఎంపీలు ప్రభుత్వంపై విమర్శలు చేస్తుంటే వారిని సభ నుండి బహిష్కరిస్తున్న ఉదంతాలు ఎక్కువగా చోటుచేసుకుంటున్నాయి. హిందూత్వ ప్రచార చిత్రం 'ది సబర్మతి రిపోర్ట్'ను వీక్షించేందుకు మోడీ, ఆయన క్యాబినెట్ సహచరులు ఇటీవల పార్లమెంట్ గ్రంథాలయాన్ని వేదికగా మార్చేశారు. గడచిన రెండు ప్రభుత్వాల పాలనలోనూ ప్రధాని మోడీ పార్లమెంటుకు వచ్చిన సందర్భాలు చాలా అరుదు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సభలో జరిగిన చర్చకు ఇచ్చిన సమాధానాన్ని కూడా ఆయన ఎన్నికల ప్రచారంగా మార్చేశారు. పార్లమెంటులో ప్రతిపక్షం లేవనెత్తిన ప్రశ్నలపై ప్రభుత్వ వైఖరిని ఆయన స్పష్టం చేయలేదు. ఒకవేళ ప్రభుత్వం వైపు నుండి సమాధానాలు వచ్చినా అవి సాదాసీదాగా, దాటవేసే రీతిలో ఉంటున్నాయి. సభలో చర్చ జరపకుండానే అనేక బిల్లులను ప్రభుత్వం ఆమోదింపజేసుకుంది. బిల్లుల ప్రతులు తమకు అందలేదని, ముసాయిదాల అధ్యయనానికి తమకు తగిన సమయం ఇవ్వలేదని ప్రతిపక్షం తరచూ ఫిర్యాదు చేసింది. ప్రతిపక్ష ఎంపీలను ప్రజలు తిరస్కరించారంటూ మోడీ చేసిన ప్రకటన వారి పాత్రను తక్కువ చేసి చూపడమే అవుతుంది. వాస్తవానికి ఇటీవలి సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తిరస్కరించింది ప్రతిపక్షాలను కాదు? బిజెపినే. భారత ప్రజాస్వామ్యంపై వ్యక్తమవుతున్న ఆందోళనకు పార్లమెంట్ 'హైజాకింగే' నిజమైన కారణమైతే అందుకు ఎవరిని నిందించాలో అందరికీ తెలిసిందే.

## జలాల్ పూర్ చెరువు దగ్గర స్థానికుల నిరసన

**యాదాద్రి భువనగిరి, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 07:** భూదాన్ పోచంపల్లి మండలం జలాల్ పూర్ చెరువు వద్ద కారు ప్రమాదంలో మృతిచెందిన ఘటనకు నిరసనగా కొత్తగూడెం - పోచంపల్లి మధ్యలో ఉన్న చెరువు కట్ట వద్ద గ్రామస్తులు ధర్నాకు దిగారు. స్పీడ్ బ్రేకర్లు, ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలని రోడ్డుపై గ్రామస్తులు బైఠాయించారు. ఎన్నిసార్లు ప్రమాదాలు జరిగిన అధికారులు పట్టించుకోవట్లేదని నిరసనకు దిగారు.

## కుప్పంలో రెండు థియేటర్లు సీజ్

**చిత్తూరు, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 07:** చిత్తూరు జిల్లా కుప్పంలో అల్లు అర్జున్ ఫ్యాన్స్‌కు షాక్ తగిలింది. పుష్ప 2 చిత్రం ప్రదర్శితమవుతున్న థియేటర్లను అధికారులు సీజ్ చేశారు. దీనిపై అల్లు అర్జున్ అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కుప్పంలో ఓ స్థానిక నేతకు చెందిన లక్ష్మీ, మహాలక్ష్మీ థియేటర్లలో పుష్ప 2 చిత్రాన్ని ప్రదర్శిస్తున్నారు. అయితే తాజాగా ఈ రెండు థియేటర్లను రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. థియేటర్ల లైసెన్స్ రెన్యువల్ చేసుకోకుండా, ఎన్‌వోసీ సర్టిఫికెట్ లేకుండానే సినిమాను ప్రదర్శిస్తున్నారంటూ నోటీసులు ఇచ్చారు. అర్ధాంతరంగా సినిమాను నిలిపివేసి మరీ థియేటర్‌కు తాళాలు వేశారు. దీంతో వీకెండ్‌లో సినిమా చూడాలని ఎంతో ఆశగా వచ్చిన ఫ్యాన్స్ తీవ్ర నిరాశకు గురయ్యారు. లైసెన్స్ రెన్యువల్ చేసుకోకుండా థియేటర్‌లో సినిమాలు ప్రదర్శిస్తున్నారని అధికారులు చెబుతున్నప్పటికీ.. దీనివెనుక కక్ష సాధింపు ఉన్నట్లుగా ఫ్యాన్స్ భావిస్తున్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల సమయంలో నంద్యాలకు వెళ్లిన అల్లు అర్జున్ వైసీపీ నేత శిల్పా రవికి మద్దతు పలకడం పవన్ కల్యాణ్ అభిమానులతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలకు ఆగ్రహం తెప్పించింది. సొంత ఫ్యామిలీకి చెందిన జనసేన అధినేత పవన్ కల్యాణ్ పార్టీకి కాకుండా ప్రత్యర్థులకు ప్రచారం చేయడమేంటని అల్లు అర్జున్‌పై పలువురు కక్ష కట్టారు. ఈ క్రమంలోనే పుష్ప 2 సినిమాపై కావాల్సినంత నెగిటివ్ ప్రచారం చేయాలని చూశారు. కానీ డిసెంబర్ 5వ తేదీన విడుదలైన పుష్ప 2 చిత్రం బ్లాక్‌బస్టర్ టాక్‌తో దూసుకెళ్తోంది. తొలిరోజే అత్యధిక గ్రాస్ వసూలు చేసిన సినిమాగా కూడా రికార్డు సృష్టించింది. ఈ క్రమంలోనే బన్నీకి వస్తున్న క్రేజ్ చూసి ఓర్వలేకనే ఇలా టీడీపీ నాయకులు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని అభిమానులు భావిస్తున్నారు.

# సినిమా

## టబు వాడే క్రీమ్స్ ఎన్ని కోట్లో తెలుసా?



హీరోయిన్లు అందంగా కనిపించేందుకు విభిన్న రకాల క్రీములను వాడుతూ ఉంటారని మనకు తెలిసిన విషయమే. అయితే, కేవలం హీరోయిన్లు మాత్రమే కాకుండా, ఇప్పుడు సర్వసాధారణంగా చాలా మంది మహిళలు కూడా ముఖానికి ఆకర్షణ కలిగించడానికి, తళతళ మెరుస్తూ కనిపించేందుకు చాలా డబ్బు ఖర్చు చేస్తున్నారు. కొందరు మహిళలు అందం కోసం లక్షలు ఖర్చు చేస్తుండగా, మరికొందరు ఇంకా ఎక్కువ ఖర్చు చేయడానికి కూడా వెనుకాడరు.తెలుగు సినీ పరిశ్రమలోని హీరోయిన్లు తమ అందాన్ని సంరక్షించడంలో అనేక పద్దతులను అనుసరించినప్పటికీ, వారిలో చాలా మంది తక్కువ ఖర్చుతోనే అందాన్ని కాపాడుకుంటున్నారు. కానీ, బాలీవుడ్ హీరోయిన్లు అందం కోసం ఎంతైనా ఖర్చు చేయడంలో వెనుకాడరు. సాధారణంగా వారు చౌకైన క్రీములను వాడరు. కాస్ట్లీ ఇంపోర్టెడ్ ప్రొడక్ట్సను విదేశాల నుంచి తెప్పించుకుని ప్రతి భాగానికి వేర్వేరు క్రీములను వాడుతూ ఉంటారు. ముఖానికి ఒక క్రీమ్, చేతులకు ఇంకొక క్రీమ్, అండర్ ఆర్మ్కి ప్రత్యేక క్రీమ్, కాళ్లకు మరో క్రీమ్, మెడకు ఇంకొక క్రీమ్ ు ఇలా ప్రతీ భాగానికి ప్రత్యేక క్రీములను వినియోగిస్తారు. ఈ క్రమంలో, ఒక ప్రముఖ బాలీవుడ్ నటి అయిన టబు తన కాళ్ల అందాన్ని మరింత మెరుగు పరచడానికి ప్రత్యేకంగా ఖరీదైన క్రీములను విదేశాల నుంచి తెప్పించుకుంటోంది. టబు కాళ్లకు మాత్రమే ఈ క్రీములను వాడేందుకు లక్షల్లో డబ్బు ఖర్చు చేస్తుందని ట్రోల్స్ కూడా వస్తున్నాయి. సీనియర్ నటి అయినప్పటికీ, టబు తన అందాన్ని జాగ్రత్తగా కాపాడుకుంటూ బాలీవుడ్‌లో ఒక ప్రత్యేకమైన స్థానాన్ని పొందుతోంది. ఆమె పొడవాటి, ఆకర్షణీయమైన కాళ్లే ఆమె అందం యొక్క ప్రధాన ఆకర్షణ అని అభిమానులు అంటుంటారు. అందుకే, కాళ్ల మెరుపును మరింత మెరుగుపరచడానికి టబు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది, అదే కోసం లక్షల్లో ఖర్చు చేస్తుందట.

## మనదీ ఒక బతుకేనా.. మనకంటే కాకి నయం



'పూరి మ్యూజింగ్స్' పేరుతో ఆసక్తికర, ఆలోచనాత్మక సంగతులు పంచుకునే ప్రముఖ దర్శకుడు పూరి జగన్నాథ్ ఈసారి మానవ జీవన విధానంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'లాడ్జ్' టైటిల్‌తో విడుదలైన ఈ వీడియోలో.. మానవుడి స్వేచ్ఛపై పెదవి విరిచారు. మనకంటే కాకులు నయమని తేల్చి పారేశారు. ఈ భూమ్మీద ఉన్న కోట్లాది జీవాలు చాలా తేలిగ్గా, సరదాగా, పైసా ఖర్చు లేకుండా ఆనందంగా బతికేస్తున్నాయని, కానీ, ఇదే గ్రహంపై ప్రతి దానికీ డబ్బు కడుతూ బతుకుతున్న ఏకైక జీవి మనిషేనని పేర్కొన్నారు. దేవుడు మనకిచ్చిన ఈ గ్రహంపై ప్రతిదానికీ డబ్బు ఎందుకు కట్టాలని ప్రశ్నించారు. పక్షి తనకు నచ్చిన చోట గూడు కట్టుకుంటుందని, చెట్టు తనకు ఇష్టమున్న ప్రాంతంలో మొలుస్తుందని, తిమింగలం తలచుకుంటే ప్రపంచ యాత్ర చేస్తుందని, అడవిని దాటేందుకు సింహానికి పాస్‌పోర్ట్ అవసరం లేదని వివరించారు. ఆఫ్రికాలోని కొంగలు కొల్లేరు గెస్ట్‌హౌస్‌లో కొన్ని రోజులు ఉండి వెళ్లిపోతాయని, ఇవన్నీ ఫ్రీగా, క్రెడిట్‌కార్డు లేకుండా బతుకుతున్నాయని పేర్కొన్నారు. కానీ మనం ఏదైనా తినాలన్నా, ఇల్లు కట్టుకోవడానికి స్థలం కావాలన్నా డబ్బులు కావాలని, నిర్మాణానికి అనుమతులు తీసుకోవాలని, దేశ సరిహద్దులు దాటాలంటే పాస్‌పోర్టు కావాలని చెప్పుకొచ్చారు. ప్రపంచాన్ని ముక్కలు చేసుకున్నామని, అది వేరే దేశమని, ఇది మనదని చెప్పుకోవడమే కాకుండా మన దేశం బతికినంత కాలం కూడా డబ్బు కడుతూనే ఉండాలని, చివరికి సమాధికి కూడా డబ్బులు చెల్లించాల్సినంత దారుణమైన పరిస్థితుల్లో ఉన్నామని, ఈ పేమెంట్ సిస్టం వల్ల ప్లానెట్ అర్థమే మారిపోయిందని పూరి ఆవేదన వ్యక్తం చేశారు.నిజం చెప్పాలంటే ఇది హోం కాదని, లాడ్జ్ అని పూరి చెప్పుకొచ్చారు. రెంట్ చెల్లించేందుకు రోజూ అందమైన క్షణాలను అమ్ముకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఎందుకు పనిచేస్తున్నామో ఎవరికీ తెలియదని, ఎంజాయ్ చేసే సమయం ఎవరికీ లేదని, ప్రపంచాన్ని చుట్టే సమయం, రాతంత్రా వెన్నెల్లో కూర్చునే సమయం కూడా లేకుండా డబ్బుల కోసం పరుగులు పెడుతూనే ఉన్నామని వాపోయారు. సముద్రం, పర్వతం, అడవి ఇలా అన్నింటినీ దేవుడు మనకు ఇచ్చాడని, కానీ దేనినీ ఆస్వాదించలేకపోతున్నామని తెలిపారు. మనిషి వ్యవసాయం నేర్చుకుని స్థిరపడడమే ఈ అనర్థాలకు కారణమన్నారు. జీవితంలో సెటిల్ అయ్యామని అనుకుని మనిషి దారి తప్పాడని చెప్పారు. తాడుబొంగం లేని జీవితమే బాగుంటుందని, పక్షుల్లా ఎగురుకుంటూ వెళ్లొచ్చన్నారు. మనం పుట్టింది అద్దెలు కట్టడానికా? అని ప్రశ్నించారు. మన కంటే కాకి మేలని అభిప్రాయపడ్డారు. మళ్లీ జన్మంటూ ఉంటే మనిషిగా పుట్టించవద్దని వేడుకుందామని, మనకు కావాల్సింది హోం కానీ, లాడ్జ్ కాదని పూరి ఆ వీడియోలో ఆవేదన వ్యక్తం చేశారు.

## విశ్వంభర ఆ రోజేనా?




చిరంజీవి 'విశ్వంభర' సినిమా కోసం మెగా అభిమానులంతా ఆతృతగా ఎదురుచూస్తున్నారు. నిజానికి ఈ సినిమా సంక్రాంతికి రావాల్సింది. కానీ 'గేమ్ చేంజర్' సంక్రాంతికి వస్తుండటంతో 'విశ్వంభర'ని వాయిదా వేయాల్సొచ్చింది. ఇటీవలే చిత్రీకరణ పూర్తిచేశారు. రిలీజ్ డేట్‌ని మాత్రం మేకర్స్ ప్రకటించలేదు. అయితే.. అందుతున్న సమాచారం ప్రకారం ఈ సినిమాను ఏప్రిల్ 10న విడుదల చేయడానికి నిర్మాతలు వి.రామకృష్ణారెడ్డి, ప్రమోద్ ఉప్పలపాటి, విక్రమ్‌రెడ్డిలు సన్నాహాలు చేస్తున్నారట. ఇదిలావుంటే.. అటు ఇటుగా అదేటైమ్‌లో ప్రభాస్ 'రాజా సాబ్' సినిమా కూడా విడుదలకు సిద్ధమవ్వున్నది. ఏప్రిల్ రెండోవారంలో 'రాజా సాబ్' రిలీజ్ కానున్నట్లు గతంలోనే చిత్రయూనిట్ ప్రకటించింది. అయితే.. ప్రభాస్ అనుబంధ సంస్థ యూవీ క్రియేషన్స్ నిర్మిస్తున్న 'విశ్వంభర'కు పోటీగా, ప్రభాస్ 'రాజా సాబ్' రావడం జరిగే పని కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఏమవుతుందో చూడాలి. ఇదిలావుండగా ఇటీవలే చిరంజీవి కొత్త సినిమా ప్రకటన వెలువడిన విషయం తెలిసిందే. యువ దర్శకుడు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహించనున్నారు. వచ్చే ఏడాది ద్వితీయార్థంలో సెట్స్‌మీదకు వెళ్లనుందని సమాచారం.

## ఫ్యాన్స్‌కు కిక్కిచ్చే న్యూస్.. వార్ 2లో హృతిక్, ఎన్టీఆర్ మధ్య క్రేజీ డ్యాన్స్





దేవరతో సాలిడ్ హిట్ అందుకున్న అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్ ప్రస్తుతం వార్ 2 సినిమాతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. వార్ సినిమాకు సీక్వెల్‌గా వస్తున్న ఈ చిత్రంలో హృతికి రోషన్ కథానాయకుడిగా నటిస్తుండగా.. తారక్ కీలక పాత్రలో మెరుస్తున్నాడు. ఆదిత్య చోప్రా ఈ సినిమాను నిర్మిస్తుండగా.. అయన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఒక క్రేజీ న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ సినిమా కోసం ఎన్టీఆర్.. చొక్కా లేని సన్నివేశాల్లో నటించబోతున్నట్లు తెలుస్తుంది. గతంలో టెంపర్ సినిమాలో ఓ పాటలో.. అలాగే అరవింద సమేత సినిమాలో ఫైట్ సీక్వెన్స్ లో షర్ట్ లేకుండా కనిపించాడు తారక్. తాజాగా వార్ 2 లోనూ అదే చేస్తున్నట్లు తెలుస్తుంది. వార్ 2 లో హృతిక్ ఎన్టీఆర్ మధ్య ఫైట్ ఉంటుందని తెలుస్తోంది. అంతేగాకుండా నాటు నాటు తరహాలో ఇద్దరు కలిసి డాన్స్ కూడా చేయబోతున్నట్లు దర్శకుడు అయన్ ముఖర్జీ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. దీనికోసం తారక్ డాన్స్ కూడా ప్రాక్టీస్ చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఒకవేళ ఇదే నిజమైతే తారక్ ఫ్యాన్స్‌తో పాటు హృతిక్ ఫ్యాన్స్‌కు పండగనే చెప్పాలి.

## దీపక్ సరోజ్ కొత్త చిత్రం ప్రారంభం




ఎన్నో సినిమాలలో బాల నటుడిగా అలరించి సిద్ధార్థ రాయ్ సినిమాతో హీరోగా మారి ప్రేక్షకులను అలరించాడు దీపక్ సరోజ్. ఆయన హీరోగా రొమాంటిక్ కల్ట్ లవ్ స్టోరీ జానర్ సినిమా ప్రారంభమైంది. శ్రీ లక్ష్మీనరసింహ ఆర్ట్స్ ప్రొడక్షన్ నెంబర్ వన్ సినిమా నేడు పూజా కార్యక్రమాలతో వైభవంగా ప్రారంభమైంది. హరీష్ గదగాని దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రంతో తన్నీరు హరిబాబు నిర్మాతగా మారుతున్నారు. దీక్షిక, అనైరా హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రంలో రఘుబాబు, హైపర్ ఆది, సత్య, యూట్యూబర్ పుంజు, యాదమ్మ రాజు, రచ్చ రవి వంటి వారు ఇతర కీలక పాత్రలలో నటిస్తున్నారు. ఈ రోజు అతిరథ మహారథుల సమక్షంలో ఈ చిత్రాన్ని సినిమా ఆఫీసులో వైభవంగా పూజా కార్యక్రమాలతో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దర్శకులు వేణు ఊడుగుల, ప్రదీప్ మద్దాలి, కమిటీ కుర్రాళ్ళు ఫేమ్ యదు వంశీ , క ఫేమ్ సుజిత్- సందీప్, సందీప్ సరోజ్, భరత్ పెద్దగాని, ఉదయ్ శర్మ, వంశీ చాగంటి, హైపర్ ఆది, రచ్చ రవి హాజరయ్యారు. పూజా కార్యక్రమాల అనంతరం ఈ సినిమా స్క్రిప్ట్ ని ప్రదీప్ మద్దాల, యదువంశీ అందించగా వేణు ఉడుగుల క్లాప్ కొట్టారు. సుజిత్ కెమెరా స్విచ్ ఆన్ చేయగా ఫస్ట్ షాట్ కి సందీప్ డైరెక్షన్ చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం డైరెక్టర్ మాట్లాడుతూ "అందరికి నమస్కారమండి, ఈ పూజా కార్యక్రమం కొచ్చినందుకు అందరికీ కృతజ్ఞతలు. నా పేరు హరీష్ ఇది నా మొదటి సినిమా. కథ చెప్పగానే నిర్మాత వెంటనే మొదలుపెడదాం అన్నారు ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటా. ఈ కథ ఒప్పుకున్నందుకు మా హీరో దీపక్ , హీరోయిన్ అనైరా ఇద్దరికీ థాంక్స్ చెబుతున్నాను. ఇక్కడికి వచ్చిన గెస్టులు వేణు గారికి, వంశీ గారికి, సందీప్ సుజిత్ గార్లకు, ప్రదీప్ గారికి చాలా థాంక్స్. ఇది కంప్లీట్ లవ్ జానర్ సినిమా. రొమాంటిక్ కాల్ టు లవ్ స్టోరీ గా ఈ సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాం. జనవరిలో మొదలుపెట్టి ఏప్రిల్ లో ముగించాలని ప్లాన్ చేస్తున్నాము. ఆశీర్వదించడానికి వచ్చిన అందరికీ చాలా థాంక్స్" ఉన్నారు.

హీరో దీపక్ సరోజ్ మాట్లాడుతూ " గుడ్ మార్నింగ్ అందరికీ నమస్కారం నాన్నోయ్ రైలు తెమ్మన్నాను తెచ్చావా? అన్న ఆ అబ్బాయిని నేనే. సిద్ధార్థ రాయ్ సినిమాకి మంచి రిసెప్షన్ ఇచ్చారు.. నా పేరు దీపక్ సరోజ్.నాన్న రైలు డైలాగు ఎప్పుడూ ఎందుకు చెబుతానంటే.. నేను ఆ డైలాగ్ ద్వారానే తెలుగు ప్రేక్షకుల మనసుల్లో నిలిచిపోయాను. ఈ సినిమా డైరెక్టర్ హరీష్ గారు ఒక మంచి ప్రేమ కథతో వస్తున్నారు. నేను మంచి కథ కోసం చూస్తున్నప్పుడు ఈ కథ విన్నాను నేను కచ్చితంగా చెప్పాల్సిన కథ అనిపించింది. టీం కూడా చాలా మంచి టీం అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్నారు. అనూప్ రూబెన్స్ గారు ఇప్పటివరకు ఎంత మంచి సంగీతం ఇచ్చారో మనకు తెలుసు. ఆయన నా సినిమాకి సంగీతం అందించడం నా అదృష్టం. మా నిర్మాత హరిబాబు గారు ఇది మొదటి సినిమానే అయినా ఆయన చాలా కాలం ఇక్కడ ఉంటారని నాకు అనిపించింది. సినిమా కోసం ఏమైనా చేయడానికి సిద్ధమైన నిర్మాతలతో సినిమా చేయడం చాలా బాగుంటుంది. సినిమాటోగ్రాఫర్ సురేష్ గారు ఎడిటర్ వరప్రసాద్ గారు ఇలా చెప్పుకుంటూ పోతే మంచి టీం సెట్ అయింది. ఈరోజు ఇక్కడికి వచ్చిన అతిథులకు మీడియా వారికి చాలా థాంక్స్. మా పిఆర్ఓ శివ గారికి ప్రత్యేక ధన్యవాదాలు" అన్నారు.

హీరోయిన్ అనైరా మాట్లాడుతూ అందరికీ నమస్కారం "ఈ ప్రాజెక్టులో భాగమైనందుకు నేను ఎంతో సంతోషంగా, ఒక రకంగా అదృష్టంగా భావిస్తున్నాను. మా దర్శక నిర్మాతలకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు చెబుతున్నాను. ఒక బయట వ్యక్తికి సినిమా అవకాశం రావడం మామూలు విషయం కాదు. కానీ వారు నాలో ఉన్న టాలెంట్ గుర్తించి నాకు అవకాశం కల్పించారు. ఇప్పుడు మాట్లాడుతుంటే నాకు గూస్ బంప్స్ వస్తున్నాయి ఎందుకంటే కెమెరా ముందు కనపడటం అనేది నాకు చిరకాల కోరిక. చిన్నప్పటినుంచి నాకు కెమెరా అన్నా సినిమా అన్నా చాలా ఇష్టం. సినిమా అంటే నాకు ఒక రకమైన పిచ్చి, సినిమా అంటే పడి చచ్చిపోతాను నాకు సినిమా అంటే అంత ఇష్టం. దీపక్ గారితో కలిసి పనిచేయటానికి చాలా ఎక్సైటెడ్ గా ఉన్నాను. మేము మా బెస్ట్ టీంతో ఎంటర్టైనింగ్ ధమాకా ప్యాకేజ్ సినిమా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము" అన్నారు.నిర్మాత హరిబాబు మాట్లాడుతూ అందరికీ పేరుపేరునా నమస్కారం నా పేరు హరిబాబు. నేను 20 ఏళ్లుగా హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో ఉన్నాను. సినిమా మీద ఉన్న ప్యాషన్ తో లక్ష్మీనరసింహ ఆర్ట్స్ అనే బ్యానర్ స్థాపించి సినిమాలు చేయడానికి సిద్ధమవుతున్నాను. ఈ సినిమాతో నిర్మాతగా పరిచయమవుతున్నాను. ఈ సినిమా కథ చెప్పిన వెంటనే నాకు బాగా నచ్చింది. వెంటనే హరీష్ గారి కథకు ఓకే చెప్పాను. చిన్నప్పటి నుంచి నాకు సినిమా రంగం అంటే చాలా ఇష్టంగా ఉండేది. అందుకే సినీ నిర్మాతగా మారాను. మా సినిమాకు సంగీతం అందించడానికి ముందుకొచ్చిన అనూప్, సినిమాటోగ్రఫీ అందిస్తున్న సురేష్ గారికి ధన్యవాదాలు. హీరో గారికి కథ చెప్పగానే మంచిగా ఉందని ఓకే చేశారు, వారికి ధన్యవాదాలు. హీరోయిన్ కూడా కథ విన్న వెంటనే ఓకే చేశారు. ఈరోజు మమ్మల్ని ఆశీర్వదించడానికి ఇక్కడికి వచ్చిన దర్శకులు, ఇతర మిత్రులు, మీడియా వారికి అందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు" అని ఆయన అన్నారు. తారాగణం: దీపక్ సరోజ్, దీక్షిక, అనైరా, రఘుబాబు, హైపర్ ఆది, సత్య, యూట్యూబర్ పుంజు, యాదమ్మ రాజు , రచ్చ రవి తదితరులు

## మోక్షజ్ఞ-ప్రశాంత్ వర్మ సినిమా ఆగిపోవడంపై క్లారిటీ ఇచ్చిన బాలయ్య

టాలీవుడ్ అగ్ర నటుడు నందమూరి బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞ వెండితెరపైకి ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే మోక్షజ్ఞ మొదటి సినిమాకు దర్శకత్వం వహించేది హన్‌మాన్ దర్శకుడు ప్రశాంత్ వర్మ అని ఇప్పటికే ప్రకటించారు. ఇక ప్రశాంత్ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా ఈ సినిమా రాబోతుండగా.. డిసెంబర్ 5న ఈ ప్రాజెక్ట్ ప్రారంభం కానుందని ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో నందమూరి అభిమానులు ఆరోజు ఎప్పుడు వస్తుందా అని ఆతృతగా ఎదురుచూస్తున్నారు. మరోవైపు దర్శకుడు ప్రశాంత్ వర్మ కూడా సింబా ఇస్ కమింగ్ అంటూ అభిమానుల్లో ఆశలను రేపాడు. అయితే ఈ తాజాగా ఈ ప్రాజెక్ట్ వాయిదా పడింది. ప్రశాంత్ వర్మ మోక్షజ్ఞ సినిమా ఆగిపోయిందంటూ సోషల్ మీడియాలో ప్రచారం మొదలైంది. దీంతో అది నిజమేనేమో అనే కంగారు ఫ్యాన్స్‌లోనూ మొదలైంది. అయితే దీనిపై తాజాగా బాలయ్య క్లారిటీ ఇచ్చాడు. రీసెంట్‌గా ఒక ఈవెంట్‌కి వచ్చిన బాలకృష్ణ మోక్షజ్ఞ సినిమా ఓపెనింగ్ గురించి మాట్లాడుతూ.. ఓపెనింగ్ ఎందుకు వాయిదా పడిందో చెప్పుకొచ్చారు. మోక్షజ్ఞకి ప్రస్తుతం ఆరోగ్యం బాలేదని అందుకే ఓపెనింగ్ పోస్ట్ పోన్ చేసినట్లు వెల్లడించారు. మరో మంచి ముహూర్తం చూసుకుని సినిమా ఓపెనింగ్ చేద్దాం అంటూ బాలయ్య చెప్పుకోచ్చారు.



EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022,
RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.